నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
27 ఆగస్టు 2017

అతి మధురం అమ్మభాష

29 తెలుగు భాషా దినోత్సవం



ఛైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు

హర్యానాలో హింస ప్రజ్వరిల్లడానికి కారణం ఎవరంటారు?

ఇంకెవరు మన మూఢ అభిమానం. చట్టం ముందు అంతా సమానమే. అలాంటప్పుడు రేప్ కేసులో డేరాబాబాకు శిక్షపడింది. అంటే అతను తప్పుచేశారని తెలిసి పోయింది. అలాంటి వ్యక్తికా మనం అభిమానులుగా ఉన్నది అని భావించకుండా ఆయన మద్దుతు దారులు రెచ్చిపోవడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం. భక్తి ఉండాలి.. మూఢ భక్తి కాదు. విశ్వాసం ఉండాలి.. అందవిశ్వాసం కాదు. అభిమానం ఉండాలి వెర్రితలలు వేయకూడదు.

వర్షం వస్తే భాగ్యనగరం నీటమునిగి పోతోంది. ఇంకెన్నాళ్లు మాకీ కష్టాలు?

అది పాలకులను అడగాల్సిన ప్రశ్న..కాకపోతే గతంకంటే ప్రస్తుతం సీన్ మారింది. కష్టాలు రాగానే పాలకులు స్పందిస్తున్నారు. రాత్రికి రాత్రి జీహెచ్ఎంసీ మొత్తం భాగ్యనగర వీధుల్లోకి వచ్చింది. నీటి సమస్య పరిష్కారానికి కృషిచేయడం మాత్రం అభినంద నీయమే. అంతేకాదు ఈ సమస్య ఒక్కరోజుతో వచ్చింది కాదు. దశాబ్దాలుగా పేరుకున్న సమస్య. దీనికి దీర్ఘకాలిక ప్రణాలికలు అవసరం. మంత్రి కేటీఆర్ మాత్రం ప్రణాళిక రెడి అయినట్లు చెబుతున్నారు. మనం కాస్త ఓపిక పట్టక తప్పదు. ఇక్కడ మరో విషయం మనం ఓ విషయం మనించాలి. నాళాలు, చెరువులు, కుంటలు ఆక్రమించి మనం నిర్మించుకున్న గృహాలు కూడా చిన్న వర్షం వచ్చినా నగరం జలమయం కావడానికి కారణం.

ఉపరాష్ట్రపతి వెంకయ్యగారిని తెలుగు రాష్ట్రాలు పోటీ పడి సన్మానిస్తున్నట్లుంది?

అలా ఎందుకు అనుకోవాలి. వెంక్యనాయుడు తెలుగు వాడు. మన తెలుగు వాడు ఉన్నతమైన పదవిని అలంకరించారు. అందుకే ఆయనను సన్మానించడం ద్వారా మనల్ని మనం సన్మానించుకుంటున్నాము అనుకోవచ్చుగా. ఇక పోటీ అంటారా. అదేమి ఉన్నట్లు కనిపించడం లేదు. అది తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ బాధ్యతగా భావిస్తున్నారని అనుకుంటున్నా.

తిరంగాను అవమానించిన చైనా... కామెంట్ ప్లీజ్!

చైనాకు అహంకారం ఎక్కువే అని చెప్పాలి. డోక్లాం వివాదం నేపథ్యంలో భారతీయుల మనో భావాలను దెబ్బతీసేలా చైనా ప్రవర్తించడం అందుకు నిదర్శనం. ఇప్పటికే డోక్లామ్ వివాదం భారత్, చెనా దేశాల సంబంధాలపై తీవ్రం ప్రభావం చూపుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తరాఖండ్ అల్మోరాలో మరో దురదృష్టకర మైన ఘటన చోటుచేసుకుంది. మన జాతీయ పతాకంలో ఉండే మూడు రంగులతో కూడిన బాక్సుల్లో బూట్లను ప్యాకింగ్ చేసి పంపినట్లు స్థానిక దుకాణదారుడు పోలీసు లను ఆశ్రయించాడు. బూట్లను పంపిన పెట్టెల పైభాగంలో మూడు రంగుల జెండా, అడుగున మాండరిన్ భాషలో పదాలు రాసి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. విచారణ జరుపుతున్నారు. అయితే అది ప్రభుత్వానికి తెలిసే జరిగిందా? లేక అక్కడి సంస్థ మనపై ద్వేషంతో చేసిందా? అనేది తేలాలి.

కాకినాడలో సీఎం చంద్రబాబు రెండు రోజుల ఎన్నికల ప్రచారం. కామెంట్ ప్లీజ్!

తప్పదు మరి. రోజులు మారాయి. ప్రతి ఎన్నిక అది ఉపఎన్నికైనా సరే.. రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. అందుకే కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా తరవున ప్రచారం చేయక తప్పుదుమరి. ప్రతి పక్షాలు కూడా అంతే ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేస్తున్నాయి. ప్రచారం ఎవరు చేసినా గెలుపేకదా పరమార్ధం.

తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుక. కోటిమందికి చీరలపంపిణీ.కామెంట్ ప్లీజ్ సార్ణ్!

మీ ఉద్దేశ్యం నాకు అర్ధమైంది. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా, మరుసటి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతుంది. సంక్షేమ కార్యక్రమాలు చాలావరకు అలానే ఉంటాయి. అయితే మనం ఇక్కడ ఒక్కటి గమనించాలి. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండగను పురస్కరించుకుని కోటి మందికి పైగా ఉన్న పేద మహిళలందరికీ ప్రభుత్వం చీరలను కానుకగా ఇవ్వాలని నిర్ణయించింది. దానివల్ల బడుగు బలహీన వర్గాల మహిళలు పండుగు రోజు కొత్త చీర కట్టుకు అవకాశం చిక్కుతోంది. అది సంతోషదాయకమే కదా. కాకపోతే చీరలు పేద మహిళలకే చెందేలా చర్యలు తీసుకోవాలి. లేదంటే పక్కదారి పట్టే ప్రమాదం ఉంది. అప్పుడు మాత్రం ప్రజాధనం దుర్వినియోగం కావడం ఖాయం.

సార్ టీటీవీ దినకరన్‌కు మద్దుతో పెరుగుతుందట. పళని స్వామి, పన్నీర్‌లకు ఆందోళన మొదలైందట. కామెంట్ ప్లీజ్

తమిళనాడులో వ్యక్తి పూజ ఎక్కువ. పార్టీల కన్నా వ్యక్తులకే ప్రాధాన్యత ఉంటుంది అక్కడ. అన్నాడీఎంకే వర్గాల విలీనం తర్వాత తమిళ రాజకీయాలు వేగంగా మారుతున్న మాట వాస్తవమే. రెండు వర్గాలు విలీనం అయినప్పుడు ప్రియారిటీ సమస్య వస్తుంది. ప్రస్తుతం ముఖ్యమమంత్రి పళనిస్వామి, పన్నీర్ సెల్వం వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్న కారణంతో ఆ వర్గం వారు దినకరన్ పంచన చేరుతున్నారు. అయితే వారి వెళ్లడానికి అసంతృప్తే కారణమా? లేక ఇంకేదయినా రాజకీయం ఉందా? అనేది ప్రస్తుతం ప్రశ్నార్ధకమే!,

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

సెటైర్

మనది మూర్ఖత్వమే!

మనం గానుగులం పీనుగులం అంటాడో కవి. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే నిజమే అనిపిస్తోంది. మనం ఏం చేస్తున్నాం? ఎందుకు చేస్తున్నాం? అనే ఆలోచన లేకుండా చేస్తున్న సంఘటనలు మూర్ఖత్వానికి అద్దం పడుతున్నాయి. చివరకు మన తోటి వారి ప్రాణాలను హరిస్తున్న సంఘటనలు చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. నమ్మకాలు ఉండాలి..కాని మూఢనమ్మకాలు మనిషి మనుగడకే ముప్పు. అభిమానం ఉండాలి. కాని వెర్రితలలు వేయొద్దు. ఇది నేను చెప్పే మాటే కాదు మన పెద్దలు ఏనాడో చెప్పారు. దానికి పురాణాలు తిరగేస్తే ఉపమానాలు కోకొల్లలు. కాని మనకు చేతిలో సెల్ ఫోన్ ఉంటే ప్రపంచమే మరిచి పోతాం. ఇక పుస్తకాలు చదివి తీరిక ఎక్కడిది. గూగుల్‌లోకి వెళితే మనకు కావాల్సిన పుస్తకాలు ఉంటాయి. కాని సోషల్ మీడియా మోజులో పడి అది మర్చి పోతున్నాం. పుస్తక పఠనాన్ని ఏనాడో మూలన పడేశాం. కాని మూఢనమ్మకాలను మాత్రం పట్టుకొని వాలాడుతున్నాం.

రామాయణం చదువుకున్నా దాని గురించి తెలుసు. రాముడు మనిషిగా అదే రాజుగానే పాలన సాగించారు. తద్వారానే ఆయనలోకాభిరాముడయ్యాడు. అంటే దైవం మానవ రూపంలో అవతరిస్తాడు. అది నిజం. అలాగాని కాశాయం కట్టివాళ్లు, నెత్తిన టోపీలు పెట్టిన వాళ్లంతా దైవసమానులు కారు. కాకపోతే మనలో ఉన్న అధ్యాత్మిక విషయాలను క్యాష్ చేసుకుంటున్నారు. ఇప్పుడు మానవ రూపంలో ఉన్న మహాను భావులు లేరన్నది నా వాదన కాదు. దేవుడెప్పుడు అశాంతిని ప్రేరేపించడు. ఆయన భక్తులు అంతే. కాని డేరాబాబా మద్దుతు దారులు మాత్రం అందుకు విరుద్ధంగా విధ్వంసం సృష్టించిన వైనం మూఢ అభిమానాన్ని, నమ్మకాన్ని ఎత్తిచూపుతుంది. ఎందుకంటే 2002లో ఇద్దరు మహిళలను అత్యాచారం చేసిన కేసులో డేరా సచ్చా సౌధా అధినేత.. గుర్మీత్ రామ్ రహీమ్‌కు రోహతక్ అలియాస్ డేరా బాబాను దోషిగా సీబీఐ ప్రత్యేక కోర్టు తేల్చింది. పంచకులలోనే గుర్మీత్‌కు వైద్యపరీక్షలు జరిపి.. అటు నుంచి రోహతక్ జైలుకు ఆయనను తరలించారు. ఈ నెల 28న డేరా బాబాకు శిక్ష ఖరారు కానుంది. ఈ క్రమంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో గుర్మీత్ మద్దతుదారులు హింసకు పాల్పడ్డారు. ఇప్పటి వరకు 30 మంది మృతి చెం దగా.. 350 మందికి పైగా గాయపడ్డారు. వందల వాహనాలకు నిప్పు పెట్టారు. అది డేరా బాబా తప్పు కూడా కాదు. ఈ అల్లర్లకు కారణం భక్తి పేరుతో దేశంలో ప్రజ్వరిల్లుతున్న అశాంతి అలజలకు కారణం మనం కొందరిని గుడ్డిగా నమ్మడమే. అందుకే పూటకో, పేటకో ఆశ్రమం వెలుస్తుంది. బాబాలు పుట్టుకొస్తున్నారు. భక్తుల సంపాదించుకొని తమ సంపాదన పెంచుకుంటున్నారు. అలాగని అందరూ దొంగబాబాలు కాదు. అందులో సాధు జీవులు, లోక కళ్యాణం కోసమే జీవితాలను అర్పిస్తున్నవారు ఉన్నారు. తెలుగులో ఓ సామెత ఉంది. అందరిని అన్నసార్లు మోసం చేయలేము. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలం అని.అదే జరిగింది అనిపిస్తుంది



ఇక్కడ. ఎందుకంటే ఒక్కసారి డేరా బాబా అనే గుర్మీత్ సింగ్ జీవితాని అవలోకన చేసుకుంటే.... సంక్షేమ, ఆధ్యాత్మిక సంస్థగా పేర్కొనే డేరా సచ్చా సౌధా 1948లో స్థాపితమైంది. 1990లో దీని బాధ్యతలను గుర్మీత్ రామ్ రహీమ్‌సింగ్ చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా డేరాకు ఐదు కోట్ల మంది మద్దతు దారులు ఉన్నట్లు సంస్థ పేర్కొంటోంది. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, సబ్సిడీపై ఆహార వస్తువులు, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ఈ సంస్థ ముఖ్యంగా దళితులు, నిమ్న కులాలకు చెందినవారిని ఎక్కువగా ఆకర్షిస్తోంది. రాజకీయంగానూ గుర్మీత్ బలాఢ్యులే. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హరియాణాలో ఆయన భాజపాకు మద్దతు ప్రకటించారు. డేరా సచ్చా సౌధా నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రముఖ నేతలతో పాటూ హరియాణా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ కూడా పాల్గొన్నారు. ఇక పంజాబ్‌లో అప్పట్లో భాజపా–అకాలీదళ్ ప్రభుత్వానికి ఆయన మద్దతు ప్రకటించారు. 2008లో గుర్మీత్ లక్ష్యంగా దాడి జరిగింది. అప్పటి నుంచి ఆయన జడ్ ప్లస్ కేటగిరీ కింద సెక్యూరిటీ పొందుతున్నారు. బుల్లెట్ ప్రూఫ్ కార్లలో చక్కర్లు కొట్టారు. ఇంకో విషయం. గుర్మీత్‌కు నటనంటే విపరీతమైన ఆసక్తి. తన పలుకుబడిని ఉపయోగించి రెండు బాలీవుడ్ సినిమాల్లో కూడా నటించారు. మెసెంజర్ ఆఫ్ గాడ్ (ఎంఎస్‌జీ), మెసెంజర్ ఆఫ్ గాడ్2 సినిమాల్లో వెండి తెరపై మెరిశారు. ఈ సినిమాలకు సహ రచయితగా కూడా వ్యవహరించారు. లెదర్ దుస్తులు, వజ్రాలు అంటే గుర్మీత్‌కూ పిచ్చి. 'లవ్ చార్జర్' అనే మ్యూజిక్ వీడియోతో గుర్మీత్ రేంజ్ అంతర్జాతీయ స్థాయికి వెళ్లింది. పలు అంతర్జాతీయ వేదికలపై ఈ వీడియోను ప్రదర్శించారు. ఈ వీడియో మెగా హిట్ అయిందని.. దాదాపు 20 లక్షల కాపీలు అమ్ముడుపోయా యని డేరా సచ్చా సౌధా అప్పట్లో చేసిన ఓ ప్రకటనలో పేర్కొంది. ఇక మహిళల రేప్ కేసులో తుది తీర్పు సందర్భంగా పంచకులలోని సీబీఐ కోర్టుకు వెళ్లే ముందు కూడా గుర్మీత్ తన దర్పాన్ని ప్రదర్శించుకున్నారు. దాదావు 200 కార్ల కాన్వాయ్‌తో కోర్టుకు చేరుకున్నారు. కాని అందరిని మన దర్పంతో మోసం చేయలేము. అందుకే కోర్టు ఆయన దోషి అని తేల్చింది. ఇదంతా చూస్తుంటే మన ఆధ్యాత్మిక బలహీనతను ఏదో ఒక బాబా క్యాష్ చేసుకుంటూ, పేరుకు పేరు, సంపాదనకు సంపాదన సాధిస్తున్నారన్నది అక్షర సత్యం. అంతేకాదు వారిపై ఈ గవాలితే అభిమానులు రెచ్చిపోతారన్న భయంతో ప్రభుత్వాలు, వారిని ప్రసన్నం చేసుకుంటే వారి అభిమానుల ఓట్లు రాలుతాయని రాజకీయ పార్టీలు సైతం అలాంటి బాబాల విషయంలో ఉదాసీన వైఖరి అవలంభించడం కూడా ఓ రకమైన మూర్ఖత్వమే. అంతే కాదు మనం మన మూఢ నమ్మకా లను, వెర్రితలలు వేసే అభిమానం విషయంలో పునరాలోచించుకోవాలి. లేదంటే ఇవాళ డేరా బాబ, రేపు గోరా బాబా, ఎల్లుండి సారా బాబా. ఇలా ఎవరో ఒకరు ,ఒక్కడో ఒక చోట మన బలహీనతను ఆధ్యాత్మికం ముసుగులో వాడుకుంటారు. మన వేళ్లతో మన కళ్లనే పొడుచుకునేలా చేస్తారు. ప్రస్తుతం హర్యాణాలో జరిగింది అదే!

శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

అదే పదివేలు...

నవకవిత్వం

నిజానికి శత్రువులు ఎక్కువ
అబద్దానికి ఆదరణ ఎక్కువ
ఒక్క నిజం చెప్పి చూడూ
ఒంటరిగా మిగిలి పోతావు
అయితేనేం..నేను నిజమే చెబుతా
ఉన్నది ఉన్నట్లు చెప్పడమే నాకు తెలుసు
నాకు నచ్చక పోతే నచ్చలేదంటా
నచ్చితే మాత్రం నిక్కచ్చిగా చెప్పేస్తా
తప్పు చేస్తే నిక్కచ్చిగా నిలదీస్తా
అది ఎదుటివాళ్లకు బాధ కల్గించవచ్చు
సమాజంలో నాకు శత్రువులు పెరగొచ్చు
నాతో స్నేహాన్ని వదులు కోవచ్చు కానీ...
ఆలస్యంగానైనా ..నిజమాడితే కలిగే ఆనందం
అబద్దంతో పొందిన ఆదరణ కంటే వంద రెట్లెక్కువ
నాకు అది చాలు....అదే పదివేలు
ఎందుకంటే....ఈ సమాజం నాది..మీరంతా నావాళ్లు
మీరు గౌరవంగా బతకడం నాక్కావాలి
అందుకోసం నేనేమైనా ఫరవాలేదు
ముందొక మాట వెనుకొక మాట
మాట్లాడి నన్ను నేను తక్కువ చేసుకోలేను
అంతెందుకు నామాటలు కటువుగా ఉంటాయి
అందుకే నేను ఎవరికి ఓ పట్టాన అర్ధం కాను
కాని నా కాఠిన్యం వెనుక కరుణ ఉందని
నా వ్యక్తిత్వం నారికేళ పాకం అని
నేను పోయిన తర్వాత గుర్తించినా చాలు
నా అంతిమ యాత్రలో...
రెండు కన్నీటి బొట్లు రాల్చితే అదే పదివేలు

..............................విచారి,
7337088972

రన్నింగ్ వాయిస్



రాజకీయ కథానాయకులు

సార్ ..సండే కవర్ స్టోరీ బాగుంది. సినిమా హీరోలు రాజకీయాల్లోకి రావడం గురించి చాలా బాగా ఇచ్చారు. ముఖ్యంగా గతంలో సక్సెస్ అయిన స్టార్స్, ప్రస్తుతం రాజకీయాల్లో ఉండి అనుకున్నది సాధించలేని వారి గురించి చక్కగా వివరించారు.

...రాగన్న, రాజమండ్రి

అవి జీవిత సత్యాలు

సార్..కూని రాగాలు చాలా బాగుంటున్నాయి. చింతిస్తే జరిగి పోయింది తిరిగి రాదంటూనే..కర్తవ్య బోధ చేశారు. నిజంగా మీరు అందిస్తున్న కూనిరాగాలు, జీవితాన్ని కాచి వడపోసినట్లున్నాయి. థ్యాంక్స్

.....చారి,నల్లగొండ

తెలుసుకున్నాం..

మీకు తెలుసా అంటూ ఫ్రీలాన్సింగ్ గురించి చక్కగా వివరించారు ధన్యవాదాలు. మాకు తెలియని విషయం తెలుసుకున్నాం. చాలా సంతోషం. నిజంగా మనకంటూ ఓ ముందస్తు ప్రణాళిక ఉంటే ఏ పనిలోనైనా విజయం సాధించవచ్చు.

.....రంగసాయి, కర్నూలు

రాశికో..

తెలుసుకుందాం శీర్షికన మీరు అందిస్తున్న కథనాలు చాలా బాగుంటున్నాయి. రాశికో జ్యోతిర్లింగం ఉంటుందని నిజంగా మాకు తెలీదు. తెలియజేసినందుకు దన్యవాదాలు.

.....శివ, హైదరాబాద్

ఏదైనా హద్దుల్లో ఉంటేనే..

సార్.. ఏదైనా హద్దుల్లో ఉంటేనే ముద్దని చక్కగా చెప్పారు సైటైరికల్‌గా. రాను రాను అభిమానం హద్దులు నీరుతోంది. సెలెబ్రిటీలు కూడా అంతే అనక తప్పదు. అమ్మానాన్నలకు అన్నం పెట్టకున్నా. అభిమాన హీరోలకు గుళ్లు, పాలాభి షేకాలు చేసే సంస్కృతి మారాలి.

....శ్రీష్మా, షాద్‌నగర్

అలనాటి అందాల తారలు

అందాల తారలు శీర్షిక చాలా బాగుంటుంది. ఈ వారం అందాల నటి రమ్యకృష్ణ, అందాల తార రాధ గురించి చక్కగా వివరించారు. నిజంగా అలనాటి అందాల తారలను గుర్తుచేస్తున్న సూర్యకు దన్యవాదాలు.

...అంజిబాబు, శ్రీకాకుళం

'కూని'రాగాలు

వ్యర్థ మాటలతో శక్తి వృధా అవుతుంది..!
వాగ్ధాటితో సభ మైమరచి పోతుంది..!!

చింతిస్తే జరిగిపోయింది తిరిగిరాదు..!
శోధిస్తే చింతనకు మూలం దొరకచ్చు..!!

విజయం నిస్వార్ధంతో వరిస్తే శాశ్వతం..!
కిరణం దేహాన్ని తాకితే ఉపశమనం..!!

మార్గం ఎంత కఠినమైనా గమనం విడువకు..!
గమ్యం ఎంత చేరువైనా శ్రమించక మానకు..!!


ఫలితాన్ని ఊహించిన ప్రయత్నం రుచించదు..!
పరిణితిలేని ప్రసంగం సభను రక్తి కట్టించదు..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

ఫన్ చ్ నారు









ఎవెంజర్స్



ఐరన్‌మాన్, హల్క్, థోర్, కెప్టెన్ అమెరికా– వీళ్ళంతా అతీత శక్తులు కలిగిన బల సంపన్నులు. వీళ్ళ సాహసాలను చిత్రీకరిస్తూ సీరిస్‌గా సినిమాలు వచ్చాయి. ఒక్కొక్కరి సాహసాలే వర్ణించ వీలులేని కథనాలుగా తయారయితే, వీరంతా కలిసి నటిస్తే ఎలా వుంటుందో ఊహించగలమా? అలాటి అసాధ్యాన్ని సుసాధ్యంచేసిన చిత్రమే ఎవెంజర్స్.సూపర్ హీరో టీమ్‌తో వచ్చిన ఎవెంజర్స్ మార్వెల్ కామిక్స్ ఆధారంగా రూపొందింది.

రాబర్డ్‌డాన్ జూ., క్రిస్ ఇవాన్స్, మార్క్ రఫెల్, క్రిస్ హెమ్స్‌వర్త్, స్కార్లెట్ జాన్సన్, జెరెమ్ రెన్నర్ తదితరులు నటించిన ఎవెంజర్స్ చిత్రానికి నిర్మాత కెవిన్ ఫీజ్. ఇక సంచలనం సృష్టించిన ఎవెంజెర్స్ చిత్రానికి దర్శకత్వం మరియు స్క్రీన్‌ప్లే సమకూర్చింది జోస్ వేడాన్.

ఐరన్‌మాన్, హల్క్, థోర్, కెప్టెన్ అమెరికా– వీళ్ళంతా అతీత శక్తులు కలిగిన బల సంపన్నులు. వీళ్ళ సాహసాలను చిత్రీకరిస్తూ సీరిస్‌గా సినిమాలు వచ్చాయి. ఒక్కొక్కరి సాహసాలే వర్ణించ వీలులేని కథనాలుగా తయారయితే, వీరంతా కలిసి నటిస్తే ఎలా వుంటుందో ఊహించగలమా? అలాటి అసాధ్యాన్ని సుసాధ్యంచేసిన చిత్రమే ఎవెంజర్స్. సూపర్ హీరో టీమ్‌తో వచ్చిన ఎవెంజర్స్ మార్వెల్ కామిక్స్ ఆధారంగా రూపొందింది.

షీల్డ్ అనే గూఢచారి విభాగానికి డైరెక్టర్ అయిన నిక్‌ఫ్యూరీ తన ఆధ్వర్యంలో జరిగే టెస్సిరాక్ట్ అనే పదార్థంపై జరిగే పరిశోధనలను పర్యవేక్షిస్తుంటాడు. సముద్రగర్భంలో దొరికిన టెస్సిరాక్ట్ అనే పదార్థం అతి శక్తివంతమైనదనీ, అది శక్తివంతమైన భూమినుండి రోదసికి మార్గం ఏర్పరచగా, ఆ మార్గంగుండాలోనికి ప్రవేశించిన ఇతర గ్రహానికి చెందిన నోర్స్‌గాడ్‌లోకి అక్కడమారణకాండ సృష్టించి ఆ టెస్సిరాక్ట్‌ను ఎత్తుకుపోతాడు. తనను ఎదిరించిన వాళ్ళను వశీకరణ విద్యతో బానిసలుగా చేసుకుంటాడు. దుర్మార్గుడైన లోకి టెస్సిరాక్ట్ సహాయంతో భూలోకాన్ని వశపరుచుకునే ప్రమాదం వుందని గ్రహించిన నిక్‌ఫ్యూరీ, ఆ బలవంతుడైన గ్రహాంతరవాసి ఆటకట్టించడానికి లోక రక్షణార్థమైన హల్క్, ఐరన్‌మాన్, కెప్టెన్ అమెరికా, థోర్‌ల సహాయాన్ని అర్థిస్తాడు. వీళ్ళు మొదట తమ ఆధిక్యతా ప్రద ర్శనలతో పోట్లాడుకున్నా, లోక రక్షణ బాధ్యతను గుర్తించి కలిసికట్టుగా పోరాడటానికి నిశ్చయించుకుంటారు.

టెస్సిరాక్ట్‌ను నియంత్రించడానికి జర్మన్ వచ్చి ఇరిడియంను దొంగిలించినలోకి అక్కడ బీభత్సాన్ని సృష్టించి, బెదిరిపోయిన ప్రజలను తనకు విధేయులుగా మోకరిల్లమంటాడు. ఐరన్‌మాన్, కెప్టెన్ అమెరికా, థోర్‌లు అతనితో యుద్ధంచేసి బందీగా పట్టుకుని షీల్డ్ విమానంలో అనగా ఫ్లైయింగ్ ఎయి క్రాఫ్ట్ కారియర్‌లో తీసుకువెళతారు. నోర్స్ గాడ్ మెరుపుదేవత కుమారుడైన థోర్, లోకి సహోదరుడు.

అ త డి ౨

ఫైటింగ్‌లు, యాక్షన్ సీన్లు ఫాస్ట్‌గా వుండి ఇది సర్కసా, వీడియో గేమా అన్న అనుమానం కలుగుతుంది. మొత్తానికి ఫొటోగ్రఫీ, స్పెషల్ ఎఫెక్ట్స్ ఈ చిత్రానికి ప్రాణం పోశాయి. నమ్మశక్యంకాని కథావస్తువు అయినప్పటికీ చిత్రీకరణ ఆకట్టుకు విధంగా వుండి అలరిస్తుంది.

సన్మార్గంలోకి తేవాలని ప్రయత్నిస్తుంటాడు. లోకిని ఎలా నియం త్రిం చాలో, టెస్సిరాక్ట్ శక్తితో ఆయుధాలను ఎలా తయారుచేయాలా అని ఆలోచించే షీల్డ్ ప్రణాళిక గురించి లోక రక్షకులు చర్చించుకుంటారు.

మెక్సికోలో ఇతర గ్రహవాసులనుండి భూమికి ఎదురయ్యే ప్రమాదాన్ని నివారించడంలో టెస్సిరాక్ట్‌ను ఎలా ఉపయోగించుకుని వాళ్ళను భయభ్రాంతులను చేశారో నిక్‌ఫ్యూరీ వివరిస్తాడు. ఇతర గ్రహం నుండి వచ్చినలోకి అనుచరులు ఎయిర్ క్రాఫ్ట్ కారియర్ మీదకు దాడిచేసి దాని ఇంజన్లను చెడగొడతారు. ఐరన్‌మాన్, కెప్టెన్ అమెరికా కలిసి ఆ ఇంజన్లను బాగుచేస్తూ, శత్రువులతో పోరాడుతుంటారు. లోకి చెరలోనుండి నేర్పుగా తప్పించుకుని, అందులోకిథోర్‌ను రప్పించి, ఆ జైలు గదినిఆకాశంలోకి విసిరేస్తాడు. అది వేగంగా

వచ్చి భూమిని ఢీకొట్టే లోపల థోర్అందులోంచి తప్పుకుంటాడు. లోకితననుతాను భూమికి అధిపతిగా ప్రకటించుకుం టాడు. టెస్సిరాక్ట్ర ప్రభావంతో తనలోకంనుండి అమెరికాలోని మాన్‌హట్టన్‌కు దారి ఏర్పరుస్తాడు. టెస్సిరాక్ట్ డివైస్‌నుస్వాధీనం చేసుకొని ఆ మార్గాన్ని మూసివేయడానికి కొందరు మిత్రులు ప్రయత్నిస్తుండగా, మరికొందరుమిత్రులు గ్రహాంతర వాసులనుఎదుర్కొంటారు. పై అధికారులు ఆ

మార్గాన్ని నాశనం చేయడానికి న్యూక్లియర్ మిస్సైల్‌ను ప్రయోగిస్తారు. జరుగనున్న ప్రమాదాన్ని పసిగట్టిన ఐరన్‌మాన్ ఆ మిస్సైల్‌ను జాగ్రత్తగాపట్టుకుని ఆ సొరంగ మార్గం మధ్యలోకిపంపి దాన్ని ధ్వంసం చేస్తాడు. దానినాశనంతో గ్రహాంతర వాసులంతాచనిపోతారు. లోకి, థోర్‌లు వాళ్ళలోకానికి– రక్షకులంతా వాళ్ళవాళ్ళ స్వస్థలాలకు వెళ్ళిపోవడంతో సినిమా ముగుస్తుంది.

ఐరన్‌మాన్, హల్క్, థోర్, కెప్టెన్‌అమెకాలతోపాటు హల్ఐ అనే విలువిద్యా నిపుణుడు, బ్లాక్ విడో అనే సుశిక్షితురాలైన లేడీ ఏజంట్ కూడా ఈఆపరేషన్‌లో పాల్గొంటారు. ఈ ఆరుగురికివిలన్‌తో పోట్లాడే అవకాశం లేకపోవడంవల్ల వాళ్ళలోవాళ్ళేపోట్లాడుకుని ప్రేక్షకులకు వినోదాన్ని కలిగిస్తారు.

ఫైటింగ్‌లు, యాక్షన్ సీన్లు ఫాస్ట్‌గా వుండి ఇది సర్కసా, వీడియో గేమా అన్న అనుమానం కలుగుతుంది. మొత్తానికి ఫొటోగ్రఫీ, స్పెషల్ ఎఫెక్ట్స్ ఈ చిత్రానికి ప్రాణం పోశాయి. నమ్మశక్యంకాని కథావస్తువు అయినప్పటికీ చిత్రీకరణ ఆకట్టుకు విధంగా వుండి అలరిస్తుంది.

MOVIE	: AVENGERS
Directed by	: Joss Whedon
Produced by	: Kevin Feige
Screenplay by	: Joss Whedon
Story by	: Zak Penn Joss Whedon
Based on	: The Avengers by Stan Lee Jack Kirby
Starring	: Robert Downey Jr.Chris Evans Mark Ruffalo Chris Hemsworth
Music by	: Alan Silvestri
Cinematography	: Seamus McGarvey
Edited by	: Jeffrey Ford Lisa Lassek
Production company	: Marvel Studios
Distributed by	: Walt Disney Studios Motion Pictures1
Release dates	: April 11, 2012
Running time	: 143 minutes[1]
Country	: United States
Language	: English
Budget	: $220 million[2]
Box office	: $1.520 billion[3]





రేపటి వాస్తవమే ఆదర్శం. అంతేకాని అది మరెక్కడో లేదు. -జవహార్‌లాల్ నెహ్రూ



బాపు దర్శకత్వం వహించిన వంశవృక్షం చిత్రంతో ఆయన ఎడిటర్‌గా చలన చిత్రసీమకు సుపరిచితులయ్యారు...నాటి నుంచి దర్శకుడు బాపు ప్రతి చిత్రంలోనూ ఎడిటర్ – అనిల్ మల్నాడ్ పేరు తప్పనిసరైంది... వంశీ తీసిన సితార చిత్రానికి 1985లో ఉత్తమ ఎడిటర్ జాతీయ పురస్కారం అందుకున్నారు. పలు భాషా చిత్రాలకు ఎడిటర్‌గా నేటికీ చురుగ్గా పనిచేస్తున్నారు... మీడియాకు, పబ్లిసిటీకి దూరంగా ఎంతో సింపుల్‌గా ఉండే ఎడిటర్ అనిల్ మల్నాడ్ గురించి తెలుసుకుందాం...

బాపు పెంచిన వృక్షం

ఎడిటర్ అనిల్ మల్నాడ్





అసలు పేరు జి.ఆర్. దత్తాత్రేయ. తమిళులు దత్తాత్రేయ పదం పలకలేకపోయారు. అందువల్ల సులువుగా ఉండేలా అనిల్ దత్ అని పిలిచేవారు. అనిల్ పుట్టిన ప్రాంతం పేరు మల్నాడు. ఆ ప్రాంతం పేరును కలుపుకుని అనిల్ మల్నాడ్‌గా స్థిరపడ్డారు. తన సొంత కృషిని నమ్ముకుని ఇండస్ట్రీలో ఎటువంటి గాడ్ ఫాదర్ లేకుండా ఎదిగారు అనిల్ మల్నాడ్.

సంపూర్ణ రామాయణం: అనిల్ తన 17వ ఏట 1970లో క్రియేటివ్ దర్శకుడు బాపు దగ్గర శోభన్‌బాబు, చంద్రకళ నటించిన సంపూర్ణరామాయణం చిత్రానికి అసిస్టెంట్ దర్శకుడిగా చేరారు. అసలు ఆయన లక్ష్యం సినిమాలకు కెమెరామెన్ అవుదామనే. అందుకని చెన్నై వచ్చేశాడు. అయితే కెమెరామెన్‌గా అనుకుంటే ఆఖరుకు ఎడిటింగ్ విభాగంలో సెట్ అయ్యాడు. ఎడిటింగ్‌లో అవకాశం వచ్చింది కదా అని ఏ మాత్రం ఆలోచించకుండా అసిస్టెంట్‌గా చేరిపోయాడు అనిల్.

అగ్రదర్శకులతో: ఎందరో అగ్రదర్శకుల వద్ద ఎటువంటి అరమరికలు లేకుండా తన కెరీర్ సాగించాడు అనిల్ మల్నాడ్. బాపు, వంశీ, గీతాకృష్ణ, రాఘవేంద్రరావు వంటి చాలామంది దర్శకులతో పనిచేశారు. అలాగే తమిళంలో ఆర్‌వీ. ఉదయ్‌కుమార్, ఆర్.కె.సెల్వమణి... వీరిద్దరి వద్దా ఎక్కువగా ఎడిటింగ్ విభాగంలో చేశారు. వీళ్లే గాక ఇంకా మణివణ్ణన్, మనోబాల... వంటి కోలీవుడ్ మేటి దర్శకులు అనిల్ వర్క్‌ని బాగా ఇష్టపడేవారు.

చదువుకునే రోజుల్లోనే కన్నడ, తుళు, కొంకిణి, తమిళం, తెలుగు, హిందీ భాషలు నేర్చుకున్నారు అనిల్. నేర్చుకున్న విద్య ఏదీ వృథా పోదు అని పెద్దలు చెప్పినట్లుగా, ఆనాడు అనిల్ నేర్చుకున్న భాషలు వివిధ భాషల్లో ఎడిటింగ్‌కు ఎంతగానో తోడ్పడ్డాయి అనిల్‌కి. పని చేయాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమంటారు అనిల్. వృత్తిని దైవంగా భావించి అంకితభావంతో పనిచేయడం అనిల్ నైజం. సినిమారంగంలో ఆ క్రమశిక్షణ, సిన్సియారిటీల వల్లే ఇన్ని సంవత్సరాలుగా ఈ రంగంలో ఉండగలిగారు.

అక్కినేని సంజీవ్ (ఎల్.వి.ప్రసాద్ తమ్ముడు), మందపాటి రామచంద్రయ్యలు ఎడిటింగ్‌లో అనిల్‌కు గురువర్యులని చాలా సందర్భాలలో చెప్పారు. సినిమాలో మొత్తం 24 ఫ్రేమ్స్ ఉంటాయి. అందులో ఎడిటింగ్ కూడా ఒకటి. ఎడిటింగ్ చేయడంలో తేడా వస్తే మాత్రం కథను అర్థం చేసుకోవడం కష్టం. సాధారణంగా ఎడిటింగ్ చేసేటప్పుడు మాతో పాటు డైరెక్టర్, కో డైరెక్టర్ ఉంటారు. వాళ్లు దగ్గర ఉంటేనే పని సులువవుతుందంటారు అనిల్. తెర వెనుక పని చేసేవాళ్లు ఎలా ఉంటారో సామాన్య ప్రజలకు తెలియదు. కానీ నటీనటులను వెండి తెర మీద చూస్తారు కనుక వారిని వెంటనే గుర్తించగలుగుతారు. వాళ్లకు వచ్చే ప్రశంసలన్నీ మాకు వచ్చినట్లే కదా అంటారు అనిల్.

సమయపాలన: బాపుగారి పది సినిమాలకు పని చేసిన తర్వాత, వంశీ, ఏడిద నాగేశ్వరరావుగారి ద్వారా అనిల్‌ని పిలిపించారట. ఆ తరవాత గీతాకృష్ణ కూడా అనిల్‌తో చేయించుకున్నారు. సీనియర్ దర్శకుడు బాపు వద్ద షూటింగ్ సమయంలో ఎప్పుడూ సమయపాలన పాటించేవారు అనిల్. అందుకే ఆ కాంబినేషన్ అలా వర్కవుట్ అయింది. అంతేకాదు అనిల్‌మల్నాడ్ ప్రయాణం తెలుగు సినిమాలతో మొదలైంది, తెలుగు సినిమా తనకు తల్లి లాంటిదంటారు. అనిల్‌కు అవార్డులు తెచ్చిందీ తెలుగు సినిమానే. బాపుగారికి అనిల్ పెద్ద కొడుకుతో సమానం అంటారెప్పుడూ... బాపుతో మొత్తం 22 సినిమాలకు పని చేశారు అనిల్. ఇండస్ట్రీలో ఇంత ఎదగడానికి కారణం బాపురమణలే. తనకు వాళ్లు సినిమా మనుషుల్లాగ అనిపించరంటారు. అంత సింపుల్‌గా ఉంటారు వాళ్లు. మొదటినుంచి అనిల్ బయట పబ్లిసిటీకి రాకపోవడానికి కారణం కూడా అదే అయివుండవచ్చు. వారి నుంచే ఆ లక్షణం అనిల్‌కు వచ్చిందని ఇండస్ట్రీ గుసగుసలాడుతుంటారు.









జాతీయ స్థాయి అవార్డు: బాపుగారి దగ్గర అనిల్ అసిస్టెంట్‌గా మొదలుపెట్టిన నాటి నుంచి ఆయన తనను దగ్గరగా చూశారు. పని పట్ల అనిల్‌కున్న నిబద్ధతను గమనించిన ఆయన, వంశవృక్షం చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టమని స్వయంగా ఆదేశించారట. ఆయన మాట కాదనలేక అంగీకరించారు అనిల్. అనిల్ మల్నాడ్‌తో ఎడిటింగ్ అంటే 10 నిమిషాలుముందే ఉండాలి అని స్వయంగా ఆయనతోనే అనిపించుకున్నారు. ఆయన నుంచి నేర్చుకున్న క్రమశిక్షణ వల్లే తాను ఈ స్థాయికి వచ్చానంటారు అనిల్.

బ్లాక్ అండ్ వైట్‌కి, రంగుల సినిమాకి ఎడిటింగ్‌లో ఏమైనా తేడా ఉంటుందా? అని అనిల్‌ని అడిగితే...ప్రస్తుతం కంప్యూటర్ విధానం రావడం వల్ల పని తేలికైపోయింది. ఆరుగురు చేసే పనిని ఒక్కరు చేసేస్తున్నాం. ఎడిటింగ్ విషయంలో రంగులు, నలుపు తెలుపు తేడా లేదంటారు. మొట్టమొదటి జాతీయ అవార్డు వంశీ తీసిన సితార చిత్రానికి 1984లో నాటి రాష్ట్రపతి జైల్‌సింగ్ చేతుల మీదుగా అందుకున్నారు. అప్పుడు అనిల్ వయసు 25 సంవత్సరాలు. అసలు అవార్డు గురించి తెలుసుకునేంత జ్ఞానం కూడా అప్పుడు తనకు లేదంటారు. దక్షిణాది వారికి జాతీయ అవార్డు రావడం చాలా విశేషం.







తెలుసుకుందాం!

గృహ రుణం కోసం ట్రై చేస్తున్నారా?

గృహ రుణం అనేది వేతన జీవులకు ఓ మంచి ఐడియా. ఇల్లు, లేదా ఫ్లాట్ కొనుగోలుకు కావాల్సినంత నగదు సిద్ధంగా ఉన్నా కొంత వరకైనా గృహ రుణం తీసుకోవడం మంచి నిర్ణయం అవుతుంది. ఎందుకంటే పన్ను రాయితీల పరంగా దీనికి పలు ప్రయోజనాలు ఉన్నాయి. పైగా రుణం తీర్చే మార్గంలో ఇల్లు రూపంలో పొదుపు చేసినట్టు కూడా అవుతుంది. అయితే, గృహ రుణం కావాలనుకునేవారు తమకు ఎంత మొత్తం వస్తుందో తెలుసుకోవడం కూడా ముఖ్యమే.

వేతనంలో మిగులు... శ్రీజిత్ అనే వ్యక్తి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. అతని వేతనం నెలకు 80వేల రూపాయలు ఉందనుకుందాం. ఇప్పుడు శ్రీజిత్‌కు గృహ రుణం ఎంత వస్తుందో ప్రాక్టికల్‌గా చూద్దాం. నెలకు 80వేల రూపాయల వేతనంలో అన్ని ఖర్చులు పోను ఎంత మిగులుతుందన్నదే ఇక్కడ ముఖ్యం. శ్రీజిత్ కేవలం 20వేల రూపాయలే ఖర్చు పెట్టి 60వేల మొత్తాన్ని పొదుపు చేస్తున్నాడని అనుకుంటే, రుణాలిచ్చే బ్యాంకులు లేదా ఇతర గృహ రుణ సంస్థలు దీన్ని పరిగణనలోకి తీసుకోవు. వాటికంటూ ఓ సూత్రం ఉంటుంది. వాటి ప్రకారమే గృహ రుణం అర్హతను తెలుస్తాయి.

బ్యాంకులను బట్ట..... ఏదేనీ ఒక బ్యాంకు గృహ రుణం మంజూరు విషయంలో వేతనంలో మిగులును 50 శాతంగా పరిగణనలోకి తీసుకుందని అనుకుందాం. దీని ప్రకారం శ్రీజిత్ వేతనం 80వేల రూపాయల్లో మిగులు 40 వేల రూపా యలు. ఒక లక్ష రూపాయల రుణాన్ని 20 ఏళ్ల కాలానికి 10.5 శాతం వడ్డీ రేటు కింద లెక్క కడితే నెలసరి వాయిదా 998 రూపాయలుగా తేలుతుంది. ఈ సూత్రాన్ని బట్టి శ్రీనివాస్ కు 40 లక్షల రూపాయల వరకు రుణం ఇస్తే, నెల సరి వాయిదా 39,920 రూపాయలు. అయితే, చాలా వరకు బ్యాంకులు వేతనంలో మిగులును 35 నుంచి 40 శాతంగానే పరిగణనలోకి తీసుకుం టాయి. దీన్ని బట్టి ఎవరికి వారు తమకు ఎంత మొత్తం గృహ రుణం వస్తుం దనేది లెక్కలేసి అవగా హనకు రావచ్చు. **ఆదాయాన్ని బట్టే...** ముఖ్యంగా బ్యాంకులకు రుణం విషయంలో వ్యక్తుల ఆదాయమే ప్రామాణికం. ఎక్కువ వేతనం ఉన్న వారికి ఎక్కువ మొత్తంలో రుణమి చ్చినా సులభంగా చెల్లిం చగలరని బ్యాంకులు విశ్వసిస్తాయి. స్వయం ఉపాధి, వృత్తుల్లో ఉన్నవారు, వ్యాపారస్థుల కంటే వేతన జీవులకే ఆదాయం విష యంలో నిలకడ ఉంటుంది. నెలకు లక్ష రూపాయలు ఆర్జించే వ్యాపారి కంటే కూడా అంతే మొత్తం ఆదాయం ఉన్న ఉద్యోగికే రుణం ఎక్కువ మొత్తంలో లభిస్తుంది. అందుకే బ్యాంకులు గత సంవత్సర కాలానికి సంబంధించిన పే స్లిప్స్, మూడేళ్ల కాలానికి ఐటీ రిటర్నుల వివరాలు, ఆరు నెలల బ్యాంకు స్టేట్ మెంట్ అడుగుతాయి. దీన్నిబట్టి దరఖాస్తుదారుడి ఆదాయం, ఖర్చు విషయంలో ఓ అంచనాకు వస్తాయన్న మాట. ప్రయాణ భత్యం, హౌసింగ్ అలవెన్స్, మెడికల్ అలవెన్స్‌లను ఆదాయంలో భాగంగా పరిగణించవు. కొంత మంది పన్నులు కట్టాల్సి వస్తుందని ఐటీ రిటర్నుల్లో ఆదాయాన్ని తక్కువగా చూపిస్తుం టారు. దీని వల్ల రుణం లభించే మొత్తం తగ్గిపోతుంది.

వయస్సును పరిగణనలోకి తీసుకుంటారు... రుణానికి దరఖాస్తు చేసుకున్న వారి వయసును కూడా బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటాయి. ఎందుకంటే 30 ఏళ్ల వ్యక్తికి రుణం మంజూరు చేస్తే రిటైర్మెంట్ లోపు మిగిలిన 30 ఏళ్ల కాలంలో రుణాన్ని పూర్తిగా చెల్లించ గలడు. అదే 50 ఏళ్ల వ్యక్తి అయితే పదవీ విరమణకు 10 ఏళ్లు మాత్రమే ఉంటుంది. తక్కువ వ్యవధిలో ఎక్కువ మొత్తం రుణం తీర్చడం అన్నది కష్టమే. దీంతో బ్యాంకులు తక్కువ రుణం మంజూరు చేస్తాయి.

గతంలో చేసిన రుణం కూడా... గత రుణ చరిత్ర ఏంటీ? అని కూడా బ్యాంకులు ఆరా తీస్తాయి. గతంలో ఏవైనా రుణాలు తీసుకున్నారా? తీసుకుంటే ఎంత కాలంలో తీర్చారు? ఆలస్యం చేశారా... నిర్ణీత గడువులోపు ముగించారా? తదితర విషయాలను పరిశీలి స్తాయి. రుణ చరిత్ర సరిగా లేదని అనిపిస్తే గృహ



రుణం ఇవ్వడానికి నిరాకరించ వచ్చు. ఒకవేళ ఇచ్చినా అర్హత కంటే తక్కువ మొత్తాన్నే మంజూరు చేస్తాయి. అంటే అసలు వేతనం ప్రకారం... దరఖాస్తుదారుడికి 40 లక్షల రుణం వరకూ మంజూరు చేయడానికి అర్హత ఉన్నా... అందులో సగం అంటే 20 లక్షల రూపాయల్లోపు ఇవ్వడానికే ఆసక్తి చూపుతాయి.

ఉద్యోగం కూడా కీలకమే.. ఇక చేస్తున్న ఉద్యోగం ఏ రంగానికి చెందినది, స్థిరత్వం ఎంత? వంటి విష యాలు కూడా కీలకం అవుతాయి. ఒడిదుడుకులు లేని రంగంలో ఉద్యోగం చేస్తూ ప్రతి నెలా నిర్ణీత తేదీన వేతనం పొందుతూ



ఉండి రుణ చరిత్ర బాగుంటే అలాంటి వారికి రుణం మంజూరుకు ఏ అడ్డంకులు ఉండవు. మిగిలిన వారితో పోలిస్తే ఎక్కువ మొత్తంలో రుణం కూడా వస్తుంది. ఒడిదుడుకులతో కూడిన రంగాలలో ఉన్న వారికి ఎక్కువ మొత్తంలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు వెనకాడతాయి. ఇక ఆ బ్యాంకు శాఖలో చాలా కాలం నుంచి ఖాతా ఉండి నిర్వహణ తీరు బాగుంటే అలాంటి వారికి రుణం లభించడం తేలికవుతుంది. అంతే కాదు గృహ రుణం విషయంలో బ్యాంకులు రంగాలు, కంపెనీల వారిగా వడ్డీ రేట్లను మారుస్తాయి. టాప్ కంపెనీల ఉద్యోగులకు వడ్డీ రేటులో రాయితీని కూడా ఇస్తాయి. పెద్దగా పేరు లేని, చిన్న కంపెనీల ఉద్యోగులకు వడ్డీ రేటు మరోలా ఉంటుంది. **ఎక్కువ రుణం కావాలంటే ఏం చేయాలి?** అన్నీ తెలుసుకున్న తర్వాత చివరిగా ఎక్కువ మొత్తంలో గృహ రుణం కావాలని కోరుకుంటున్నారా..? అయితే, వీటిని ఫాలో అయితే సరి. దీర్ఘకాల వ్యవధికి రుణాన్ని తీసుకోండి. ఎందుకంటే కాల వ్యవధిని బట్టే నెలసరి వాయిదా ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు 10 ఏళ్ల వ్యవధికి 20 లక్షల రుణం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. అదే కాల వ్యవధిని 20 ఏళ్లకు పెంచుకుంటే 30 లక్షల రూపాయల రుణం పొందవచ్చు. గృహ రుణం తీసుకునే ముందు పాత రుణాలు ఏవైనా ఉంటే వాటిని మొత్తం తీర్చివేయండి. దాంతో వేతనంలో మిగులు పెరిగి ఎక్కువ మొత్తంలో గృహ రుణం పొందడానికి వీలవుతుంది. అవసరమైతే చేబదులు తీసుకుని అయినా తీర్చివేయడం నయం. లేదా పాత రుణం తీర్చే కాల వ్యవధిని పొడిగించుకోండి. దాంతో నెలవారీ రుణ వాయిదా తగ్గిపోతుంది. దీంతో వేతనంలో ఎక్కువ మిగులు చూపించుకుని గృహ రుణం ఎక్కువ పొందవచ్చు. ఇక రుణ దరఖాస్తుదారుల్లో జీవిత భాగస్వామి లేదా తల్లిదండ్రుల్లో ఒకరిని చేర్చడం కూడా తెలివైన నిర్ణయమే. దీంతో రుణ అర్హత పెరుగుతుంది. ఇద్దరు వ్యక్తుల ఆదాయాన్ని బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటాయి. వేతనం కాకుండా ఇంటి అద్దెలు, డిపాజిట్లపై వడ్డీ ఇలా ఇతరత్రా ఆదాయం ఏమైనా ఉంటే అందుకు ఆధారాలను చూపించడం ద్వారా ఎక్కువ రుణానికి అర్హత సాధించవచ్చు. అయితే, ఈ సమాచారం గృహ రుణం తీసుకోవాలని అనుకునే వారు ఒక అవగాహనకు రావడం కోసం మాత్రమే. పూర్తి వివరాల కోసం బ్యాంకు అధికారులను, ఆర్థిక నిపుణులను సంప్రదించడం మరీ మంచిది.

మీకు తెలుసా?

వేదాలు, ఇతిహాసాల కాలం నుంచి నేటి వరకు మానవ జీవితాలతో సర్పాలకు విడదీయరాని బంధం ఉంది. కొన్ని సందర్భాల్లో నాగదేవతగా పూజలందుకుంటే, మరికొన్ని వేళల్లో ప్రాణాలు తీసే విషనాగుగా ప్రజల ఆగ్రహానికి కారణం అవుతుంది. అందుకే అనంత పద్మనాభ స్వామి ఆలయంలో నాగ బంధం ఉన్న ఆరో నేలమాళిగను తెరిచేందుకు పండితులు అంగీకరించట్లేదనే విషయం తెలిసిందే. నాగజాతి విశేషాల సమాహారం ఇది. కశ్యపునికి ఇద్దరు భార్యలు. కద్రువ, వినత. ఇది కృతయుగంలోని విషయం. పుత్ర కామేష్ఠ యాగానంతరం వారి వారి కోరికల ప్రకారం కద్రువకు ఐదు వందల ఏళ్ల పాటు నేతి కుండలలో భద్రపరచగా కద్రువ గుడ్ల నుంచి శేషుడు, వాసుకి, ఐరావతం, తక్షక, కర్కోటక, ధనంజయ, కాళీయ ఇత్యాది నాగుల వెలువడ్డారు. తల్లి తొందర పాటు వల్ల వినత అండాల నుంచి సగం దేహంతో అనూరుడు, ఆ తరువాత మరో ఐదు వందల ఏళ్లకు గరుడుడు జన్మించారని భారతంలోని అది పర్వం ద్వితీయాశ్వాసంలో పేర్కొన్నారు. ఆది శేషుడు భూభారాన్ని వహించగా, వాసుకి పాల సముద్ర మధనంలో తరిత్రాడుగా ఉపయోగపడ్డాడు. తక్షకుని విషం, చోరత్వం, పరీక్షిత్తు మరణానికి, జనమేజయుడు నిర్వహించిన సర్ప యాగానికి హేతువులైనాయి. కాళీయ మర్దనం కృష్ణావతారంలో ముఖ్య ఘట్టం. శివుని కంఠంలో హారంగా, విష్ణువు పడకగా సర్పాలు వారికి అత్యంత సన్నిహితులైనాయి. తండ్రి ఒక్కరే అయినా తల్లుల మధ్య గల వైషమ్యం, పిల్లల మధ్య విరోధానికి ఎలా దారి తీస్తుందో నాగులు, గరుత్మంతుడి వృత్తాంతం ద్వారా మనకు అవగతమవుతుంది.

సర్పం-సప్త ప్రతీకలు...

ప్రాచీన కాలం నుంచి సర్పం సప్త విషయాలకు ప్రతీ కగా ఉంది. అనేక తెగలలో సర్పం సృష్టిలో ప్రముఖ పాత్ర వహించిందని నమ్మే వారు. దేవునిగా పూజించేవారు. తన తోకను తానే మింగుతూ వృత్తాకారంలో ఉన్న సర్పాన్ని అనంతానికి చిహ్నంగా ప్రాచీనులు భావించారు. నవీన శాస్త్రజ్ఞుడు కెకూలే ఈ చిహ్నాన్ని కలగని బెంజిన్ అణు నిర్మాణాన్ని ఊహించాడని, అదే రసా యన శాస్త్రంలో మరో ముందడుగు అయిందని చెబుతారు. పునరుజ్జీవ నానికి, పునర్యవ్వనానికి, కుబుసాన్ని విడిచి తిరిగి శక్తిని పొందడం ద్వారా ఎస్కు లేపియస్ దేవునికి ప్రీతిపాత్రమై, సర్పం వైద్యరంగానికి చిహ్నమైంది. గ్రీకులకు, రోమన్లకు సంరక్షక దేవత. హోమగుండాల వద్ద చిహ్నంగా ఉంది. కౌరవుల యుద్ధ పతాకం సర్పం. అంతేకాక జ్ఞానానికి సైతానుకు కూడా సర్పాలే గుర్తు.

తొలి మానవుల పతనం...

ఈజిప్షియన్లకు, హిబ్రూలకు, కానన్లెట్లకు, మధ్యధరా (ప్రాంతం వారికి, ఉగ్రాయిట్లు, సుమేరియన్లకు సర్పాలు సరప్ (మంట పుట్టించేవి), నాహాస్, పెటెన్, బెటెన్, నాగులుగా సుపరిచితమే. గిల్గామేష్ కథలో నానా కష్టాలు పడి గిల్గామేష్ సాధించుకు వచ్చిన మృత సంజీవనీలతను సర్పం అపహరించుకొని పోయి మానవులకు మృత్యువు తప్పనిసరి చేస్తుంది. ఉదంకుని దగ్గరి కుండలాలపహరించుకొని పోయి తక్షకుడు సర్పయాగంలో తన వంశ వినాశనానికి కారణ భూతుడవుతాడు. జ్ఞాన ఫలాన్ని ఈవ్, ఆదాం తొలి మానవ దంపతులు తినేలా చేసి సాతాన్ సర్పం తొలి మానవుల పతనానికి కారణమయ్యాడు. ఈజిప్షియన్లకు నాగ దేవతలున్నారు. యురియస్ సర్పం రక్షణకు, ఎపెప్ కీడుకు, ఎనెప్ సంతానానికి దేవతలు. గ్రీకులకు డ్రాగన్ అంటే మహాసర్పం. ప్రాచీన గాథల్లో డ్రాగన్‌లు ఎక్కువ. నాగుల చవితి మనకు అత్యంత ప్రియమైన పండగ. ఓహియో దేశంలో ప్రసిద్ధి కెక్కిన మహా సర్పవు దిబ్బ అమెరికన్ ఇండియన్లకు పవిత్రమైనది. దీని పొడవు అరకిలోమీటరు.

మహారాజయోగం

జూపిటర్ దేవత సర్ప రూపంలో ఒలింపియాకు ప్రత్యక్షమైనాడని అందుకే అతని ఆశీస్సులతో అలెగ్జాండర్ జనించాడని ఓ ఐతిహ్యం. మార్క్ ఏంటోనీ క్లియోపాత్రను ముద్దుగా ద సర్పెంట్ ఆఫ్ ఓ ల్డ్ నైల్ నైలు నదీ సర్పంగా పిలిచేవారట. క్లియో పాత్ర మరణించేప్పుడు ఏస్ప్ సర్పాలను పెదాలకు, హృదయంపై కాటు వేయించు కొని నిశ్శబ్దంగా నిష్క్రమించడం మనకు తెలుసు. మొదలయిన పదం తిరిగి వాక్యం చివర వచ్చే కవిత్వ పంక్తులను సర్పెంటైన్ వర్సెస్ అంటారు. సర్ప బంధ కవిత్వం మనకు తెలుసు.

సర్పజాతులు

ఆస్ట్రేలియన్ల ఆదిమ తెగలు ఇంద్రధనుస్సు సర్పం భూమికి పర్వతాలతో, నదులతో నిర్మించిందని నమ్ముతారు. సర్పం కలలోకి రావడం శృంగారానికి, కామేచ్ఛకి చిహ్నంగా ఫ్రాయిడ్ లాంటి మానసిక శాస్త్రజ్ఞులు చెప్పారు. సంవత్సరానికి లక్షమందిని మృత్యుల్ని చేసే విష జాతి సర్పాలు 600 ఉంటే, మొత్తం 3,000 రకాల పాముల ఉన్నాయని ఒక అంచనా. అర్జునుడు నాగకన్య ఉలూచిని పెళ్లాడాడు. కంబోడియాలోని అంగ్‌కోర్ రాజ వంశీకులు తాము బ్రహ్మణ రాజకుమారుడు నాగుల యువరాణిల సంతానమని విశ్వసిస్తారు. హితుడిగాను, శత్రువుగాను సర్పం ప్రసిద్ధమే. అందుకే భగవానుడిలా వాక్రుచ్చినాడు. సర్పాణా మస్మి వాసుకిః అనంత శ్చాస్మి నాగానాం..అని

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్





ఎన్ని ఫ్లాపులు ఇచ్చినా.. ఒకోసారి మాట తూలినా.. మళ్లీ మళ్లీ నమ్ముతూనే ఉంటారు. అభిమానిస్తూనే ఉంటారు. ఇది టాలీవుడ్ ప్రేక్షకుల వీక్నెస్ అయితే.. దీన్ని బేస్ చేసుకుని రీబౌండ్ అయిన వాళ్లు చాలామందే ఉంటారు. ఇప్పుడు పూరీ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. బౌన్స్ బ్యాక్ అయేందుకు పూరీ చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కాదు. కానీ అవేవీ సక్సెస్ కాని సిట్యుయేషన్ లో.. నందమూరి బాలకృష్ణ 101వ చిత్రం పైసా వసూల్ చేసే అవకాశం రావడం.. మరోవారంలో రిలీజ్ కి రెడీ చేసేయడం జరిగిపోయాయి.

పూరీ హీరోయిన్ల పై ఫోకస్ లేదు

తన సినిమాల్లో కొత్త కొత్త భామలను తీసుకురావడం పూరీ జగన్నాథ్ కు అలవాటు. అంతే కాదు.. పూరీ తెచ్చే భామలకు తెగ క్రేజ్ ఉంటుందనే





టాక్ కూడా ఇండస్ట్రీలో ఉంది. అది వాస్తవమే అయినా.. అసలు పూరీ తెచ్చిన భామలు అంతో ఇంతో పేరు తెచ్చుకుని చాలా కాలమే అయింది. కెరీర్ తొలి నాళ్లలో ఇలియానా(రెండో సినిమా).. రక్షిత.. ఆశిన్ లాంటి కొందరు హీరోయిన్స్ బాగానే క్లిక్ అయ్యారు. ఆ తర్వాత లెక్కకు మించి హీరోయిన్స్.. ఐటెం భామలను పూరీ పట్టుకొచ్చినా అందులో మెప్పించింది మాత్రం కొందరే. రీసెంట్ గా అయితే ఇజం మూవీతో అదితి ఆర్యను తీసుకొచ్చినా ఒరిగిందేమీ లేదు. రోగ్ అంటూ అప్పటికే ఫెయిల్యూర్స్ లో ఉన్న మన్నారా చోప్రా.. ఏంజెలా క్రిస్లింకీ కెరీర్ లకు ఏ మాత్రం హెల్ప్ కాలేకపోయాడు.

ఇక ఇప్పుడు పైసా వసూల్ తో ముస్కాన్ సేథిని తీసుకొస్తున్నాడు పూరీ. ఇదే సినిమాతో కైరా దత్ కూడా కనిపించనుంది. అయితే.. ట్రైలర్ వరకూ చూస్తే మాత్రం వీరిపై ఎవరి ఫోకస్ పడలేదు. సినిమా రిలీజ్ అయ్యాక అయినా సిట్యుయేషన్ ఎలా ఉంటుందో.. పూరీ కొత్త భామ ముస్కాన్ సేథీ ఎలా మురిపిస్తుందో.. పైసా వసూల్ అనిపిస్తుందో లేదో అనే విషయంలో.. అందరిలోనూ అంచనాల కంటే అనుమానాలే ఎక్కువగా ఉన్నాయి. అసలు పూరి హీరోయిన్లు ఎందుకో ఎక్కట్లేదు అంటూ ఇప్పటికే జనాలు పెదవి విరిచేస్తున్నారు.



అతి మధురం అమ్మ భాష

తేట తెట తెలుగులా..తెల్లవారి వెలుగులా..కలకలా గలగలా..కదిలి వచ్చింది కన్నెఅప్సరా అంటాడో సినీ కవి అంటే..అప్సరలాంటి అందం.. చీకట్లను చీల్చుకువచ్చే వెలుగులాంటి తేజం.. కలబోసిన భాష తెలుగు. అంతేకాదు యుగయుగాల ఉప్పెనలో ఒడిదుడుకులు అధిమించి తేనెలాగ జాలువారిన భాష తెలుగు. అలాంటి తెలుగు పరాయి పడుచు ఆంగ్లం మెజులో పడి మసక బారి పోతోంది. ఏదో సినిమాలో ఎమ్మెస్ నారాయణ తెలుగు పండితుని పాత్రలో చెప్పినట్లు..తెలుగు భాష మృతభాషగా మారిపోతుందా అన్న ఆందోళనా మాతృభాషాభిమానుల్లో వ్యక్తమవుతోంది. అందుకే తెలుగు మాతృభాషా దినోత్సవం రోజైనా..పాడనా తెలుగు పాటా..పరవశమై..అంటూ పాడుకుందాం. ఏ దేశం చేరుకున్నా..ఎన్ని భాషలు నేర్చుకున్నా.. ... మా భాష, మా వేషం మాలోని పౌరుషం తెలుగుని గుర్తుంచుకుంటామని ప్రతిన తీసుకుందాం. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగుకు పట్టిన గొడుగు..గిడుగు గురించి, మన భాషా స్థితిగతుల గురించి ఓసారి నెమరు వేసుకుందాం!

మాతృభాష దినోత్సవ నేపథ్యం.. 1947లో...భారత్ విభజన సమయంలో బెంగాల్ ప్రాంతంలోని పశ్చిమభాగం భారతదేశంలోని తూర్పుప్రాంతం పాకిస్థాన్‌లోకి వెళ్లిపోయాయి. తూర్పు పాకిస్థాన్‌గా గుర్తించిన ఆ ప్రాంతానికీ, పాకిస్థాన్‌కీ మధ్య ఆనాటి నుంచే ఆర్థిక, సాంస్కృతిక, భాషాపరమైన సంఘర్షణ ఉండేది. ఉర్దూను పాక్ అధికార భాషగా గుర్తించడంతో , బెంగాలీ మాట్లాడే తూర్పు పాకిస్థాన్‌లో ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమం మెదలెంది. ప్రభుత్వం హింసామార్గాల్లో ఉద్యమాన్ని అణిచే ప్రయత్నం చేసింది. ఢాకా విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అయినా ఉద్యమం ఆగలేదు. మరింతతీవ్రరూపం దాల్చింది. 1956 ఫిబ్రవరి 29న పాక్ సర్కారు బెంగాలీని కూడా మరో అధికార భాషగా గుర్తించింది. ఆతర్వాత జరిగిన విముక్తి పోరాటంలో ఆ ప్రాంతం బంగ్లాదేశ్‌గా అవతరించింది. మాతృభాష కోసం నలుగురు యువకులు ప్రాణాలర్పించిన ఫిబ్రవరి 21వ తేదీని ఐక్యరాజ్యసమితి సాంస్కృతిక విభాగమైన యునెస్కో 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం'గా ప్రకటించింది. కాని శిష్ట వ్యవహారిక' రూప శిల్పి గిడుగు రామమూర్తి జయంతి అయిన ఆగస్టు 29న తెలుగు–మాతృభాషా దినోత్సవంగా పాటిస్తున్నాం.

గిడుగు.. తెలుగుకు పట్టిన గొడుగు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని ...తెలుగు ప్రజలు మాతృభాషా దినోత్సవంగా పాటిస్తున్నారు. శిష్ట వ్యవహారికం పేరిట వాడుక భాషలో బోధనకు ఆయన పెద్దపీట వేశారు. శ్రీకాకుళం జిల్లాలోని పర్వతాల పేటలో 1863 ఆగస్టు 29న వీర్రాజు, వెంకమ్మ దంపతులకు గిడుగు జన్మించారు. 1875లో తండ్రి మరణించేవరకూ పర్వతాల పేటలో చదువుకున్న రామమూర్తి ఆ తరువాత విశాఖలోని తన మేనమామ ఇంటికి చేరుకున్నారు. అక్కడ హైస్కూల్లో చదువుతున్న రోజుల్లోనే ముఖలింగ దేవాలయం శాసనాలను సొంతగా చదివి అర్థం చేసుకున్నారు. 1879లో మెట్రిక్యులేషన్ పాసయిన తరువాత టీచరుగా పని చేస్తూ, చదువు కొనసాగించారు. 1886లో ఎఫ్.ఎను, 1896లో బి.ఎను డిస్టింక్షన్‌లో పూర్తి చేశారు. గజపతి మహారాజు స్కూలు కాలేజీలో అధ్యాపకుడిగా పని చేశారు. తెలుగు భాషా బోధనను వ్యావహారికంలో చేయాలన్న ఆయన ఆలోచనకు 1907లో ఉత్తర కోస్తా జిల్లాలకు స్కూళ్ల ఇన్‌స్పెక్టర్‌గా వచ్చిన జె.ఎ.యేట్స్ అనే ఆంగ్లేయుడి నుంచి మద్దతు లభించింది.

అప్పటి ఏ వీఎన్ కాలేజీ ప్రధానాధ్యాపకుడు శ్రీనివాస అయ్యంగార్, గురజాడ అప్పారావు, యేట్స్, గిడుగు రామమూర్తి పంతులు కలిసి వ్యావహారిక భాషలో బోధనోద్యమానికి శ్రీకారం చుట్టారు. అప్పటికే రామమూర్తి వ్యావహారిక భాషలో బోధన కోసం ప్రచారం చేస్తున్నారు. ఇందుకోసం 'తెలుగు' అనే పత్రికను గిడుగు ప్రా రంభించారు. వీరి కృషి కారణంగా 1912–13లో స్కూల్ ఫైనల్ బోర్డు తె లుగు వ్యాస పరీక్షను గద్యంలో లేదా వ్యావహారిక భాషలో రాయొచ్చని ఆదేశాలు జారీ చేసింది. అప్ప టి నుంచి స్కూలు, కాలేజీ పాఠ్యపుస్తకాలు వ్యావహారిక భాషలో వెలువడడం మొదలుపెట్టాయి. ఆ తరువాత ప్రభుత్వం వేసిన ఒ క కమిటీలో గ్రాంథిక వాదులు ఆధిపత్యంతో వ్యావహారిక భాషలో బోధనను రద్దు చేసినా అనంతర కాలంలో పున రు ద్ధరించారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఆ యన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఉత్తరాంధ్ర అడవుల్లో సవరులు అనే తెగ భా షను నేర్చుకుని అందులో వారికి బోధించారు. దీంతో మద్రాసు ప్రభుత్వం రావు బహద్దూర్ బిరుదునివ్వగా ఆ తరువాత కెజర్ ఈ హింద్ బిరుదు ఆయనకు లభించింది. వ్యావహారిక భాషకు ఇంత సేవ చేసిన గిడుగు రామమూర్తి 1940, జనవరి 22న మరణించారు.

ఎన్నో భాషలు! మనదేశంలో 1652 మాతృభాషలున్నాయి. వీటిలో మహా అయితే ఓ పదిహేను, పదహారు భాషలకు లిపి ఉంది. రెండువందల భాషలకు పదహారు వందలకుపైగా మాండలికాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక లక్షణా లున్న భాషలు సుమారు ఆరువేలు. ప్రపంచీకరణ పుణ్యమా అని వీటిలో సగానికిసగం ప్రమాదంలో పడ్డాయి. భాషాశాస్త్రవేత్తల అంచనా ప్రకారం...గత మూడువందల సంవత్సరాల్లో ఒక్క అమెరికా, ఆస్ట్రేలియాలలోనే అనేక మాతృభాషలు అంతమైపోయాయి. వివిధ తెగల భాషలు కనుమరుగైపోయాయి. ఈ ప్రమాదాన్ని నివారించే ప్రయత్నంలో భాగంగానే యునెస్కో 'మాతృభాషల పరిరక్షణ అన్నది ప్రజల జాతీయ, పౌర, రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక హక్కులలో అంతర్భాగం' అని నిర్ధారించింది. 'కనీసం ముప్ఫైశాతం పిల్లలు తమ మాతృభాషను నేర్చుకోవడం మానేస్తే, ఆ భాష ఉనికి ప్రమాదంలో పడినట్టే' అంటూ హెచ్చరించింది. ఆ లెక్కన తెలుగు భాషకూ ప్రమాదం పొంచి ఉన్నట్టే!అందుకే ఈ తెలుగు భాషా దినోత్సవం రోజైనా మనం దానిని ఆ ప్రమాదం నుంచి కాపాడుకనేందుకు కంకణం కట్టుకుందాం.

ఏ భాష అయినా మాతృభాష తర్వాతే... బిడ్డ భూమ్మీద పడగానే ముందుగా కనిపించేది అమ్మ ముఖమే. ముందుగా వినిపించేది అమ్మ మాటే. ముందుగా పలికేది 'అమ్మ...' అనే కమ్మని పదమే.. అందుకే అది అమ్మభాష అయింది. బిడ్డ ఎదుగుదలకు అమ్మపాలెంత అవసరవో, వికాసానికి అమ్మభాషంత ముఖ్యం! మానసిక శాస్త్రవేత్తలు కూడా అంగీకరించిన మాట. అందుకే ఏ భాష అయినా మాతృభాష తర్వాతే... ఏ మాట అయినా తెలుగుమాట తర్వాతే.

శతాబ్దాల నాడే మన అజంతాల భాష దిగంతాలకు వ్యాపించింది. క్రీస్తుశకం ఒకటో శతాబ్దం నాటికే శాతవాహన చక్రవర్తి హాలుడు తన 'గాథాసప్తశతి'లో తెలుగు పదాలు ప్రయోగించాడు. ప్రపంచ కథానికల్లో మెట్టమెదటిది, గుణాఢ్యుడు రాసిన తెలుగు కథే. తెలుగు భాషలో ప్రతి ఉచ్చారణకీ ఓ ప్రత్యేకాక్షరం ఉంది. పదం చివరలో అచ్చులు చేర్చుకునే సులువుండటం వల్ల ఏ భాషాపదాన్నయినా ఇట్టే సొంతం చేసుకోగల సత్తా ఉంది. అందుకే 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అని ఆకాశానికెత్తేశారు హాల్డెన్ దొరగారు. 'సుందర తెనుంగై' అని తెగ మెచ్చుకున్నారు తమిళకవి సుబ్రహ్మణ్యభారతి. నిజమే మరి, తెలుగువాడిగా పుట్టాలన్నా, తెలుగు భాష మాట్లాడాలన్నా ఎంతో కొంత పుణ్యంచేసుకునుండాలి. పూర్వజన్మ సుకృతం ఉంటేకానీ, ఆ మహద్భాగ్యం దక్కదన్న నిజం మనం గుర్తించాలి.

ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద తెలుగు వర్ణమాల యాభై ఏడక్షరాలు, మూడు ఉభయాక్షరాలున్న మన వర్ణమాల ప్రపంచ భాషల్లోనే రెండో అతి పెద్దదిగా మన్ననలందుకుంటున్నా. దేశం మెత్తం మీద హిందీ తరువాత ఎక్కువమంది మాట్లాడే భాష మన తెలుగే! ఏ దేశమేగినా ఎన్ని భాషలు నేర్చుకున్నా అవన్నీ మాతృభాషకు ప్రత్యామ్నాయం కానేకావు. ఇంగ్లిషులో ఒకే పదానికి అనేక పర్యాయపదాలు ఉండగా, ఒక్కో ప్రత్యేక పదం ద్వారా ఒక్కో ప్రత్యేక భావాన్ని స్పష్టంగా అందించగల సామర్థ్యం తెలుగు భాషకుంది. మాతృభాషలో



G.V.Rama Murti



విద్యాభోదన పిల్లకు మానసిక వత్తిడి ఉండదు. వేలుచేస్తుందని మానసిక నిపునులు పదే పదే చెప్తున్నా మనం మాత్రం.. ఇంగ్లీషు మోజులో పడి కొట్టుకు పోతున్నాం. అందుకే పెళ్లి కాగానే తల్లిని మరిచిన చందంగా. పెళ్లాం కుడుములు వండి పెట్టిందని తల్లిని తరిమేస్తామా.. పరభాషలు నేర్చినంత మాతృభాష చేదవునా అంటాడో ఆధునిక కవి. ప్రపంచ ప్రజలతో అనుసంధానముకోసం ఇంగ్లిష్ నేర్చుకోవడం తప్పనిసరి అయినందున మనవిద్యావిధానములో ..ఇంగ్లిష్ కమ్యూనికేషం భాష గా మాత్రమే ఉండాలి.

ద్రవిడ భాషల్లో తెలుగు మాట్లాడేవారే అధికం భారత రాజ్యాంగం గుర్తించిన ముఖ్యమైన నాలుగు ద్రావిడ భాషలలో తెలుగు ఒకటి. మిగిలినవి తమిళం, కన్నడం, మలయాళం. భారతదేశంలో ద్రావిడ భాషలను మాట్లాడేవారిలో తెలుగు మాట్లాడేవారి సంఖ్య అధికం. ఈ విషయంలో మొత్తం భారతదేశంలో హిందీ ప్రధమ స్థానం వహిస్తే తెలుగు రెండవ స్థానం పొందుతూంది. తెలుగు వారి సాహిత్యం అతి

> కావ్యాలం కార చూడామణి, అప్పకవీయం మొదలైన వాటిలో వ్యాకరణాంశాలు బహుకొద్దిగా ఉన్నాయి. కావ్య వాఙ్మయం బహుముఖంగా విస్తరించు కుపోయింది. ముందువచ్చిన వ్యాకరణాలన్నీ 19వ శతాబ్దం నాటికి అసమగ్రాలుగా కనిపించాయి. ఇది గ్రహించి పరవస్తు చిన్నయ ప్రాచీన వ్యాకరణ మర్యాదలతో సంస్కృతంలో సూత్రప్రాయంగా తెలుగు వ్యాకరణం రచించాడు.

ప్రాచీనమైంది. రెండు వేల ంంవత్సరాల క్రితమే తెలుగు ఒక స్వతంత్ర భాషగా స్థిరపడిపోయింది. తెలుగు నుడికారము, మృదుమధుర భావగర్భితము, అత్యంత హృదయానందకము. ప్రపంచ భాషలలో ఎట్టి శబ్దాన్నైనా తనలో జీర్ణించుకోగల సత్తా, ఏ శబ్దాన్నైనా ఉచ్చరింపజేయగల శక్తి అటు సంస్కృతానికీ ఇటు తెలుగుకు తప్ప మరే భాషకూ లేదు. అంతటి తెలుగు భాషకు నన్నయభట్టు మొదలుకొని ఎందరెందరో కవులు వ్యాకరణాలు రచించారు. ఇంకా రచనలు కొనసాగిస్తూనే ఉన్నారు. తెలుగు వ్యాకరణాలలో మొట్టమొదటిది 11వ శతాబ్దంలో వెలువడిన ఆంధ్ర శబ్ద చింతామణి. భారత రచనకు పూర్వమే నన్నయ దీనిని రచించాడనే వాదోపవాదాలు ఉన్నాయి. ఇది నన్నయ కృతమని కొందరు, కాదని మరికొందరూ వాదిస్తున్నారు. క్రీస్తుశకం 13వ శతాబ్దంలో అధర్వణాచార్యులు ఆంధ్ర శబ్ద చింతామణి సూత్రాలకు వివరణలు, సవరణలు చూవుతూ వార్తికములు సంస్కృతంలో రచించారు. లక్షణ లక్ష్య సమన్వయంగా క్రీస్తుశకం 13వ శతాబ్దంలో కేతన ఆంధ్ర భాషాభూషణము తెలుగు మాటలకు తెలుగు భాషలో వ్రాయబడిన మొదటి గ్రంథము. 15వ శతాబ్దంలో విన్నకోట పెద్దన వ్యాకరణాంశములతోపాటు చందోలంకార రూపమగు కావ్య లక్షణాలను కూడా చేర్చి కావ్యాలంకార చూడామణిని తెలుగు పద్య రూపంలో రచించాడు. ఇదే కాలంలో వెల్లంకి తాతంభట్టు కవి లోక చింతామణి వ్యాకరణాంశాలతోపాటు కొన్ని లక్షణాలను చేర్చి తెలుగు పద్యాలలో రచించాడు. తరువాత 16వ శతాబ్దంలో ముద్దరాజు రామన పైవాటికన్నా కొంత మేలుగా కవిజన సంజీవని రచించాడు. ఇది కూడా పద్య రూపంలో ఉన్నా అక్కడక్కడ వచనాలతో వివరించబడింది. 17వ శతాబ్దంలో బాల సరస్వతి ఆంధ్ర శబ్ద చింతామణికి బాల సరస్వతీయము అను తెలుగు టీకను వ్రాశాడు.

బాల సరస్వతీయం వల్లే ఆంధ్ర శబ్ద చింతామణి ప్రచారంలోకి వచ్చింది. ఇదే శతాబ్దంలో కాకునూరి అప్పకవి ఆంధ్ర శబ్ద చింతామణిని తెనిగించి అప్పకవీయము రచించాడు. ఇదే సమగ్ర లక్షణ గ్రంథమనిపించుకుంది. 17వ శతాబ్దంలోనే అహోబల పండితుడు పూర్వ కవుల గ్రంధాలను పరిశోధించాడు. కవి శిరోభూషణము అను గ్రంథమును సంస్కృతంలో చింతామణికి వ్యాఖ్యానం వ్రాశారు. దీనినే పండితులు అహోబల పండితీయం అన్నారు. ఈ శతాబ్దంలోనే మండ నరసింహ కవి సూత్ర వివరణము సంస్కృతంలోనూ, ఉదాహరణలు తెలుగులోను పెట్టి ఆంధ్ర కౌముదిని రచించాడు.సర్వ లక్షణ సార సంగ్రహం గణపవరపు వేంకటకవి రచంచాడు. అదే పేరుతో 18వ శతాబ్దంలో కూచిమంచి తిమ్మకవి మూడు ఆశ్వాసముల పద్య గ్రంథమును ఎక్కువ వ్యాకరణ విశేషాలతో లక్షణ సంస్కారంతో రచించాడు. తరువాత కస్తూరి రంగకవి ఆనందరంగ రాట్ఛందము, ఆడిదం సూరకవి యొక్క కవి సంశయ విచ్ఛేదము వచ్చాయి. ఆయా కాలాలకు తగినట్టుగా ఈ గ్రంథాలు కనిపించినా 19వ శతాబ్దం నాటికి అన్నీ అసమగ్రాలుగనే కనిపించాయి. చింతామణి, అహోబిల పండితీయం సంస్కృతంలో వచ్చాయి. ఇవి సంస్కృతం తెలిసినవారికి మాత్రమే ఉపయోగపడుతు న్నాయి. తరువాత వచ్చిన ఆంధ్ర భాషాభూషణాదులు తెలుగు పద్యాలలో ఉన్నాయి. ఇవి తెలుగు తెలిసిన వారికి ఉపయో గపడినా ఎక్కువగా కావ్య లక్షణాలను నిరూపిస్తున్నాయి. కావ్యాలం కార చూడామణి, అప్పకవీయం మొదలైన వాటిలో వ్యాకరణాంశాలు బహుకొద్దిగా ఉన్నాయి. కావ్య వాఙ్మయం బహుముఖంగా విస్తరించు కుపోయింది. ముందువచ్చిన వ్యాకరణాలన్నీ 19వ శతాబ్దం నాటికి అసమగ్రాలుగా కనిపించాయి. ఇది గ్రహించి పరవస్తు చిన్నయ ప్రాచీన వ్యాకరణ మర్యాదలతో సంస్కృతంలో సూత్రప్రాయంగా తెలుగు వ్యాకరణం రచించాడు. ఇదేగాక ఇతడు సంస్కృత భాషలో పాండిత్యం సంపాదించాడు. అనేక ప్రాచీన లక్షణ గ్రంధాలను పరిశీలించాడు. తెలుగు భారతము, భాగవతము మొదలైన గ్రంథా లలో ప్రయోగాలను తెలుసుకున్నాడు. వీటితోపాటు అనుభవాన్ని కూడా జోడించి క్రమపద్ధతిలో తెలుగు సూత్రాలతో మిక్కిలి సులభ శైలిలో వివరణలతోసహా బాల వ్యాకరణం రచించాడు. ఈ చిన్నయ బాల వ్యాకరణమే తరువాత వచ్చిన వ్యాకరణకర్తలకు అందరికీ ఆధారమైంది. ఇదే ఆంధ్ర భాషకు ప్రామాణికమైన వ్యాకరణ గ్రంధము.

ఒక్కసారి ఆలోచిద్దాం.. భాషను నివసించే జీవరాసితో పోల్చటం జరిగింది. అంటే భాష కూడా దేశ, కాల, పరిస్థితులకు అనుగుణంగా తగిన మార్పులను చేసుకుంటూ ముందుకు సాగిపోతూ ఉంటుంది. లాటిన్ భాషలోని పదాలు ఇంగ్లీష్ భాషలోనికి రావటం, ఇంగ్లీష్ భాషలోని పదాలు తెలుగులోకి ప్రవహించటం మనకు తెలిసిన విషయమే! కాబట్టి, తెలుగు భాష కల్తీ అయిపోతుందని మనం బాధ పడవలసిన పని లేదు. అంతెందుకు అమెరికాలోని తెలుగు పిల్లల మీద ఇంగ్లీష్ భాష యొక్క ప్రభావం అత్యంత బలోపేతంగా ఉం టుంది. దానికి కారణాలు అనేకం. దానిని కూడా మనం తప్పు పట్టడానికి లేదు. మన తెలుగు పిల్లలు మాతృ భాషను వదిలేయ కుండా, ఏవిధంగా తెలుగు భాషను అనర్గళగా చదవటం, రాయటం, మాట్లాడటం నేర్చుకుంటారనేది మన ఆలోచించవలసిన అతి ముఖ్యమయిన విషయం. దానికి తోడు అమ్మను మమ్మీని చేసి, నాన్నను డాడీ అంటూ డమ్మీగా మార్చిన ఆంగ్లభాషపై మితిమీరిన వ్యామోహం మాత్రం ప్రమాద కరమే. ఎందుకంటే మాతృ భాషలో విద్యాబోధన చాలా మంచిదని, తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడం తేలిక న్నది శాస్త్రీయంగా నిరూపిత మైన అంశం. ఇతర భాషల మీద పట్టుసాధించాలంటే ముందు మన మాతృభాష తెలుగు మీద పట్టు సాధించాలన్న నగ్నసత్యాన్ని మనం విస్మరించకూడదు. మరీ ముఖ్యంగా తల్లిదండ్రులు ఈ విషయం గుర్తించి ప్రవర్తించాలి. పిల్లలను ఆంగ్లమాధ్యమంలో చదివిస్తేనే బాగు పడతారన్న అపోహను వీడాలి. కాకపోతే శాస్త్ర సాంకేతిక అంశాలు పూర్తిగా తెలుగులో లభించనందున మన ఎదుగుదలకు ఆంగ్లం అవసరమే. కాకపోతే అది మాతృభాషద్వారా నేర్చు కుంటే మరింత రాణిస్తదన్న అంశం గుర్తించాలి. అందుకే పాశ్చాత్య భాషలపై మోజుతో మన తల్లిభాషకు మనం చేస్తున్న అన్యాయాన్ని తెలుసు కుందాం. అమ్మభాషకు న్యాయం చేసేందుకు నేటి నుంచే కంకణ బద్ధులం అవుదాం. ఆదిశలోమాతృభాషా దినోత్సవం రోజు ముందడుగు వేద్దాం! అతి మధురమైన అమ్మభాషను గొప్పతనాన్ని లోకానికి చాటుదాం.!

మా తెలుగు తల్లికి మల్లె పూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కను చూపులో కరుణ
చిరునవ్వు లో సిరులు దొరలించు మా తల్లి....అని పాడుకుందాం.!!







మనసుని ఆహ్లాదకరమైన ఆలోచనలతో నింపితే జీవితం సుఖమయం అవుతుంది - విల్కిన్స్

సమయాన్ని సరిగా వినియోగించుకోలేని వ్యక్తులు ఏ రంగంలోనూ విజయం సాధించలేరు - షేక్స్పియర్

అందాల తారలు

నటి కవిత



ప్రముఖ తెలుగు చలనచిత్ర నటి కవిత. తెలుగులో పలు విజయవంతమైన చిత్రాలలో నటించింది. తమిళం, కన్నడ,మలయాళ భాషలలో 130 చిత్రాలలో నటించింది. కొన్ని టెలివిజన్ ధారావాహికలలో కూడా నటించింది. పశ్చిమగోదావరి జిల్లా, నిడమర్రులో జన్మించింది. ఈవిడ ఆరు నెలల పిల్లగా ఉన్నప్పుడే వీరి కుటుంబం హైదరాబాద్ వచ్చేసింది. ఈమెకు ఆరేళ్లున్నప్పుడు మద్రాస్ కు మకాం మార్చారు. అక్కడ వీళ్ళ నాన్న వ్యాపారం చేసి సర్వం నష్ట పోయి, కుటుంబం రోడ్డున పడింది. ఒక్క పూట మాత్రం వీరికి తిండి పెట్టగలిగేవారు వీళ్ళ నాన్న. చదువులు చెప్పించే స్తోమత అసలే లేదు.

దాంతో మద్రాసు లో తెలుగువారి కోసం ఉచితంగా చదువు చెప్పే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నది. అలాంటి సమయంలో వీళ్ళ నాన్నకు కృష్ణయ్య అనే నిర్మాత పరిచయమయ్యారు. ఆయన కవితను చూసి...చక్కగా ఉన్నావ్, సినిమాల్లో నటిస్తావా... అనడిగారు. అందుకు కవిత మాత్రం చదువుకోవాలి అనేసి తిరస్కరించిందట. కానీ వీరి నాన్న బలవంతంపై ఆడిషన్స్‌కు హాజరైనది. అలా ఓ మంజు అనే తమిళ సినిమాలో 11 ఏళ్ళ వయస్సులో కథానాయికగా సినీరంగ ప్రవేశం చేసింది. ఆ చిత్రం విజయం కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. తెలుగులో సిరిసిరిమువ్వ చిత్రంలో జయప్రదకు చెల్లెలి పాత్రలో మొదటగా నటించింది. పూర్తి స్థాయి కథానాయికగా చుట్టాలున్నారు జాగ్రత్త చిత్రంలో నటించింది. ఇక సినిమాలు తగ్గాక కొంతకాలం తెలుగుదేశం పార్టీలో చేరి క్రియాశీలకంగా వ్యవహరించింది.

1984 లో, 19 ఏళ్ళ వయస్సులో ఈవిడ వివాహం సింగపూర్ వ్యాపారవేత్త దశరథరాజ్ తో జరిగింది. వీరు చెన్నై లో మొదట తర్వాత హైదరాబాద్ లో స్థిరపడ్డారు. కవితకు ముగ్గురు కుమార్తెలు సంతానము. తన వలన నలుగురికీ కాస్తయినా మంచి జరగాలన్న ఉద్దేశంతో హెల్పింగ్ హ్యాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది. ఇప్పటి వరకూ కొందరిని చదివించింది. కొందరు పేద యువతీ యువకులకు పెళ్ళిళ్లు జరిపించిందు. కొందరికి జీవితంలో స్థిరపడేందుకు సాయపడింది. కానీ ఇవన్నీ ప్రచారం చేసుకోలేదు.

కవిత తెలుగులో సోగ్గాడు, సిరిసిరిమువ్వ, పొట్టేలు పున్నమ్మ, శభాష్ గోపి ప్రెసిడెంట్ పేరమ్మ, అల్లుడు పట్టిన భరతం, ఆరని మంటలు, పారిజాతం (1980) బడాయి బసవయ్య, బొమ్మల కొలువ, రక్తసంబంధం, వెంకటేశ్వర వ్రత మహాత్యం, సుబ్బారాయుడు సుబ్బలక్ష్మి, అమృతకలశం, గోలనాగమ్మ, చిన్నారి చిట్టిబాబు, శ్రీరస్తు శుభమస్తు , కదలి వచ్చిన కనకదుర్గ, పార్వతి, బంగారు భూమి, డాక్టర్ సినీ యాక్టర్, ప్రతిజ్ఞ, అగ్నిజ్వాల, ఛండీ చాముండీ, పల్లెటూరి పిడుగు, ప్రళయ గర్జన, రుద్రమ్మ , మాయగాడు, ప్రేమ దీపాలు, హైక్లాస్ అత్త లోక్లాస్ అల్లుడు, నిన్నే పెళ్లాడతా, సీతారాముడు తదితర చిత్రాల్లో నటించి మంచి నటిగా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం ఆమె టీడీపీ రాజకీ.యాల్లో చురుకైన పాత్ర పోషిస్తోంది. ఇటీవలే పార్టీ పట్ల కొంత అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.

అమల అక్కినేని..2




అమల అక్కినేని... తెలుగు సినిమా నటి. జంతు సంక్షేమ కార్యకర్త. అమల తల్లి ఐర్లాండ్ దేశస్థురాలు. తండ్రి బెంగాలీ. ప్రముఖ నాట్యకారిణి రుక్మిణీఆరండేల్వద్ద శాస్త్రీయ నృత్య శిక్షణ పొందుతున్న సమయంలో అమల, తమిళ దర్శకుడు భారతీ రాజా దృష్టిలో పడి ఆయన దర్శకత్వం వహించిన వైశాలి తమిళ చిత్రం ద్వారా కథానాయికగా సినీరంగంలోనికి ప్రవేశించింది. తెలుగులో ఈమె మొదటిచిత్రం డి.రామానాయుడు నిర్మించిన చినబాబు. ఆ చిత్రంలో కథానాయకుడు నాగార్జున. నాగార్జునతో ఆ చిత్ర నిర్మాణ సమయంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి వారిరువురూ 1993లో వివాహబంధం ద్వారా ఒక్కటయ్యేలా చేసింది.

వీరిరువురికీ 1994లో అఖిల్ అనే కుమారుడు కలిగాడు. నాగార్జునతో వివాహం తర్వాత అమల సినిమాలకు దూరమైంది. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలపై దృష్టి సారించింది. సినిమాలకు దూరమైన తర్వాత లైఫ్ ఈజ్ బ్యూటీ ఫుల్ సినిమాద్వారా తిరిగి వెండితెరపై కనిపించిన అమల తన నటనతో అందరినీ మెప్పించింది తల్లి పాత్రలో. ఆ తర్వాత అక్కినేని కుటుంబం మొత్తం నటించిన మనం చిత్రంలో అమల అతిథి పాత్రలో కనిపించింది. జంతు సంక్షేమ కార్యకర్తగా చురుకైన పాత్ర పోషిస్తున్న అమల కొడుగు అఖిల్ కెరీర్ పై దృష్టి సారించింది. ఇక అమలు తెలుగులో చినబాబు, శివ, ప్రేమ యుద్ధం, ఘర్షణ, నిర్ణయం, రాజా విక్రమార్క, మనం, (అతిథి పాత్ర), లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాల్లో నటించింది. వెండితెరపై ఆమె కనిపించింది కొద్ది కాలమే అయినా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. మంచి నటిగా, రాణించింది.

కథ

మూడు ముళ్ళు ఒక హృదయం



గతవారం తరువాయి

మనిషికి కావల్సింది మానవత... డబ్బు వ్యాపకంలో మానవత మరిచిన మనిషి శాశ్వతంగా బ్రతికి బట్టకడతామన్నట్టు ఊహించి, సంపాదన ఆర్జనకోసం విపరీత పరిణామాలకు దారి మల్లాడు. అర్థం వయసుపై బడింది. కానీ నాలో పదవీ వ్యామోహం, సంపాదన వ్యామోహం తగ్గలేదు.

పైగా ఒక బిక్షగాడికి కూడా అణా పైసా వేయని పాపాత్ముడ్ని నేను.. ఒక పేదవాడికి ఆసరాగా నిలువలేకపోయిన దౌర్భాగ్యున్ని, చుట్టూ చేరిన చీడ పురుగుల్ని మేపాను.

మాటు వేసి, కాటు వేసే విషసర్పాలకు పాలు పోసి పోషించాను. ఛీ! నాదీ ఒక బతుకేనా? ఈ శరీరం ఇన్నాళ్ళు జీవించి ఫలితమేముంది. ఏసీ కార్లో తిరుగుతూ సమాజాన్ని మరచిపోయాను. ఏసీ రూముల్లో కూర్చుని మానవత్వాన్ని మరచిపోయాను. నా ఈ శరీరాన్ని కాపాడుకున్నాను తప్ప, పేదవాడి శ్రమను గుర్తించలేకపోయాను. దేవుడు మంచిపనే చేసాడు. వ్యర్థమైన ఆ శరీరంలో నుండి ఆత్మను వేరుచేసాడు.

"దేవుడా... ఎక్కడున్నావ్..? చనిపోతే దేవుని దగ్గరకు చేరుతారంటారే... స్వర్గం లేదా నరకం అనుభవిస్తారంటారే... మరి నేనెందుకు గాలిలో మిళితం అయిపోయి... ఎటూ గాక మధ్యలో ఆగిపోయాను... నీ ధరికి దారే లేదంటావా? చెప్పు..." అలాగే గట్టిగా అంటున్నాను... ఏదీ..! నాదీ నా పిలుపు నాకే వినిపించడం లేదే..! ఔను... నేనిప్పుడు దేహం వదిలిన గాలిని... అంటే ఆత్మని.

★★★

ఒకసారి డాక్టర్ రామయ్య దగ్గరికి వెళ్ళినప్పుడు... గుండె కాస్త వీక్‌గా వుంది జాగ్రత్తగా వుండమన్నాడు. అప్పుడు నాలో భయం పుట్టింది... శరీరం వణుకు పుట్టింది. అయ్యో... నా ప్రాణం నిలుపుకోవాలి... ఎలా? ఎలా? ప్రాణం మీద తీపి ఆ సమయంలో ఆస్తులు మరిచిపోయాను. అంతస్తులు మరిచిపోయాను. భార్యా పిల్లలు, స్నేహితులు, చుట్టాన్ని చివరికి నా ఎదురుగా వున్న డాక్టర్ కూడా నాలో కలిగిన ప్రాణ భయానికి కనపడలేదు.

అంతా బాగుంటే అందరూ కావాలి. అన్నిటికన్నా మిన్న డబ్బు కావాలి. ఆస్తి గొడవలు, ఉన్నత పదవులకై పీకులాటలు. ఒకటేమిటి శరీరం అలసిపోయేదాకా పోరాడతాం... నాకు అడ్డొచ్చిన వాళ్ళని చంపించి, ఆడబిడ్డల పసుపు కుంకాల్ని తుడిపేసాను. పాపం అనుకోలేదు. పైసలు కావాలనుకున్నాను.

ఒక్కొక్కటి స్ఫురణతో... శూన్యంలో తేలియాడుతున్నాను. నీకు ఈ భూమితో సంబంధం తెగిపోయింది. ఆ దేహంతో బంధం వీడిపోయింది. గాలితో కూడిన ఆత్మతో గాలిలో గాలినై తిరుగుతున్నాను. డబ్బు వ్యామోహంలో పడి నా కాంట్రాక్ట్‌కు అడ్డొచ్చిన ఒకతనికి వార్నింగ్ ఇవ్వడానికి, కోపంగా బయలుదేరిన పాపానికి, నేలను విడిచి నింగిలో చేరాల్సిన పరిస్థితి వచ్చింది. డ్రైవర్‌ని ఇంటి దగ్గరే పెట్టి నేనే చాలా స్పీడుగా బయలుదేరాను.

సంపద వ్యామోహంలో నాకేదీ కనిపించలేదు... వెళ్తూ వెళ్తూ డివైడర్‌కి కారు వెళ్ళి బలంగా గుద్దుకుంది... అంతే! ఏం జరిగిందో తెలీదు. ఇలా శూన్యంలో నిలిచిపోయి... నా శవాన్ని చూడాల్సి వచ్చింది.

ఆర్భాటంగా తీసుకెళ్ళిన నా శవాన్ని గుంతలో పరుండబెట్టి ఒక్కొక్కరు తలా పిడికెడు మన్ను వేసారు... అంతే... అంతటితో నా రూపురేఖలు ఈ భూమ్మీద మాసిపోయాయి... ఆరువందల ఎకరాలకు భూస్వామినైన నాకు, చివరికి ఆరడుగుల నేల స్థిరమైనందుకు నాలో నేనే సిగ్గు పడి... గాల్లోకి మిళితయ్యాను.

> అదేమిటి వైద్యం కోసం కదా వచ్చింది. వారం రోజులు వుండి వెళ్లిపోవడం కాదా? శాశ్వతంగా ఇక్కడే వుండాలా? అనుకుంటే కళ్లు తిరిగాయి. లేచేసరికి మంచంలో వుంది. "కంగారుపడకండి, మనం అంతా ఒకటే...జబ్బు తగ్గాక ఇళ్లకి వెళ్లిపోతాం, అదేలెండి వాళ్లు రానిస్తేనే..." నవ్వింది ఒక నడివయసు అమ్మాయి. జబ్బు అంటేదేమిటి, తనగురించి తెలిసిపోయిందా...ఆమెకి కూడా అదే వుందా? భగవంతుడా అంటూ గట్టిగా ఏడ్చింది.

ఇంతలో ఎంత తేడా? ఎంత వంచన? ఏమి సాధించాలి వచ్చి, ఏమి చూసింది? అర్థం కాలేదు. "అమ్మగారూ ఆటో కావాలా?" ఆటోవాడు వెంటపడ్డాడు. వద్దు అన్నట్టుగా తలవూపింది. వాడు అంత దూరానికి వెళ్లగానే అప్పుడు మళ్లీ పిలిచింది. " ఇదిగో నిన్నే పిలిస్తే వినిపించదా? వెళ్లమంటే వెళ్లిపోవడమేనా?" అని ఎగిరింది. వాడు ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు..."ఎక్కడికమ్మా?" "కనిపించడంలా? చేతిలో సూట్కేసుతో ఇంకెక్కడికి పోతారు...స్టేషనుకి పోనివ్వు" " ఏవూరికండీ?" వాడు వదిలేట్టు లేడు " గో...దారికి సరేనా" అంది.

" ఇవాళ లేటవుతుందమ్మా బండి ఎక్కడో పట్టాలు తప్పిందని ఇందాక నా ఆటోలోనే ఇంటికి వెళ్లారు ఒకళ్లు" అన్నాడు...దుర్గ మాట్లాడలేదు. ఎటో చూస్తూ కూచుంది. కళ్లు ఏడ్చినట్టుగా వున్నాయి. ఆటోవాడి మనసు కీడు శంకించింది. " ఇంట్లో చెప్పే వస్తున్నారా అమ్మా?" మాటల్లో పెట్టదల్చుకున్నాడు. " ఇక్కడ ఆపు" స్టేషను అల్లంతదూరాన వుండగానే చివాల్న దిగిపోయి, యాభై రూపాయల నోటు సీటుమీదికి విసిరికొట్టి, చిల్లర తీసుకోకుండానే... నాలుగడుగులు వేసిందో లేదో..." ఎక్కడికే దుర్గీ...ఇటొచ్చావు? నీకు వరంగల్లులో టీచరు ఉద్యోగం వచ్చిందని నీ తోటికోడలు చెప్పిందిలే" అంటూ తగులుకుంది మల్లికాంబ పిన్ని. హమ్మో ! ఈవిడా ఆవలించకుండానే పేగుల్లెక్కపెడుతుందిగా...అనుకోలేదు కనకదుర్గ. ఇవాళ అన్నిటికీ కలిపి కక్ష తీర్చుకోవాలనుకుంది... అంచేత "ఏమిటి పిన్నీ...చిన్న పిల్లని పిలిచినట్టు దుర్గీ ఏమిటి....కనకదుర్గా శ్రీవత్సలా అనలేవూ..." కసురుకుంది. " ఏమోనమ్మా...నాకవన్నీ తెలీదు చిన్నప్పటినుంచీ ఇదే కదా అలవాటు..."చిన్నబుచ్చుకుంది పాపం...ఇప్పుడు దుర్గకి శాంతంగా అనిపించింది. " అది అంటున్నా...తెలుసుకోవాలి కదా, చిన్నప్పుడు వున్నట్టు కాలం ఇప్పుడు వుందా...అంతా మారిపోయింది. సర్వనాశనం అయిపోయంది. ఈ స్టేషను విషయమే చూడ్రాదూ...ఇదివరకు సిమెంటు చేసిన కొత్త కాబట్టి తుడిచిన అద్దంలా వుండేది. ఇప్పుడు గొప్పులూగోతులూ ఎలా బైటపడ్డాయో చూడు...చూశావా లేదా..." మల్లికాంబ పిన్ని మొహం గుర్తుతెచ్చుకుని దుర్గ పకపకా నవ్వింది. తన నవ్వు విని పక్కవాటాలోంచి ఒక తల తొంగి చూసింది. హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తుల్ని అక్కున చేర్చుకోండి అని సమాచారస్రవంతి చెబుతోంది. కుటుంబాలు మాత్రం మనుషుల్ని తరిమివేస్తున్నాయి. దుర్గకి భర్త ద్వారా రావాల్సిన పొలం, బ్యాంకు బ్యాలెన్సూ రావడం లేదు. నీ మొగుడి వైద్యానికే అయింది బోలెడు ఖర్చు...అంటున్నారు. మరి నా వైద్యం మాటేమిటి నన్నెలా బతకమంటారు?...అంటే జవాబు లేదు. చూద్దాం...చూద్దాం...చూద్దాం...చూద్దాం...అడిగీ అడిగీ చస్తుంది కదా అని ధైర్యం. వ్యాధి వ్యాధి అని ఎవరైనా గుర్తుచేస్తే తప్ప దుర్గకి అనారోగ్యంగా ఏమీ అనిపించడంలేదు...కానీ ఆరోగ్యవంతురాల్ని చూసినట్టు కాకుండా ఇంకెలాగో చూస్తున్నట్టు అనుమానంగా మాత్రం వుంది. అది భరించడమే కష్టంగా వుంది. ఎప్పుడోగానీ తన కోసం ఎవరో వస్తారు. కొంచెం ప్రేమిస్తారు. వద్దు తప్పు...అని తను వారించినా వినరు. అది అలానే జరుగుతుంది తనకి తెలుసు. మొన్న కల కూడా వచ్చింది. దుర్గ ఎదురుచూస్తోంది...ఎదురుచూస్తోంది...

వున్నపళాన కరెంటు పోయింది. మసక వెన్నెల...మాట్లాడుతున్నట్టుగావుంది. కాదు దుర్గే తనలో తాను మాట్లాడుకుంటోంది...ఏడుస్తోంది...నవ్వుతోంది...పిచ్చెక్కిందేమో అనుకుంటున్నారు అంతా...ఏమిటి? పిచ్చా...నాకా? ఆ మాటంటే చంపేస్తాను జాగ్రత్త అంటోంది దుర్గ....

– నరెద్దుల రాజారెడ్డి

క్లాస్ టీచర్ : చూడండి పిల్లలూ ఇది లంచ్ సమయం.
మీరంతా దేవునికి ప్రార్థించి
ఆ తర్వాత భోంచేయండి..
గోపీ : ఆ అవసరం మాకు లేదు టీచర్ మా అమ్మ బాగానే వండుతుంది...

★★★

జడ్జి : ఏమయ్యా రెండు సంవత్సరాల్లో ఇప్పటికి పదిసార్లు జైలుకొచ్చావ్...
నీకు సిగ్గనిపించడం లేదా...
ముద్దాయి : సిగ్గెందుకు సార్...నేను బయటికెళ్లిన ప్రతి సారి కూడా విపరీతంగా
రేట్లు పెరిగిపోతున్నాయి. నా సంపాదనకు
ఏ మాత్రం చాలడం లేదు.
హాయిగా జైలుకొస్తే బోర్డింగ్, లాడ్జింగ్ ఫ్రీ కదా...బాయస్ హాస్టల్‌లో ఉన్నట్లుంది.

★★★

కొడుకు : నాన్నా...కాకి అరిస్తే చుట్టాలొస్తారట కదా...మరి చుట్టాలు వెళ్లిపోవాలంటే?
తండ్రి : ఏముంది మీ అమ్మ అరిస్తే చాలు వచ్చిన చుట్టాలు వెళ్లిపోతారు...

దేన్ని నమ్మాలి?

ఆలస్యం అమృతం విషం అంటారు. మళ్లీ వాళ్లే నిదానమే ప్రదానం అంటారు. దేన్ని నమ్మాలి?' చిరాగ్గా అన్నాడు సుబ్బారావు.
'పెద్దలమాటల్లో ఏమాత్రం అబద్ధం ఉండదు.మొదటది ప్రేమించడానికి, రెండోది పెళ్లి చేసుకోవడానికి' చెప్పాడు రామారావు.

హేరాయిల్...

'ఈ హేరాయిల్ వాడితే నిజంగా జుట్టు మొలుస్తుందంటారా?' షాపతనిని అనుమానంగా అడిగాడు రమణారావ్
'మొలుస్తుందంటారా ఏమిటండీ బాబూ! నెత్తిమీద ఒక్క వెంట్రుక కూడా లేని పెద్దమనిషొకాయన ఓ వారం పాటు ఇది వాడాక, మేం పంపించిన బిల్లు చూసుకుని జుట్టు పీక్కున్నాడు....'

కలిసి కట్టుగా....

శేఖర్: నాకు ఓ వెయ్యి రూపాయలు అప్పుకావాల్రా...
గోపి: అలా ఐతే పద....
శేఖర్: ఎక్కడికి?
గోపి:నాకూ వెయ్యిరూపాయలు అప్పు కావాలి, ఇద్దరం ట్రై చేస్దాం.

చెరిసగం....

'కష్టసుఖాలు మనం సరిసమానంగా పంచుకోవాలి కాంతం..!''అలాగేనండీ...మీరు కష్టాలు.., నేను సుఖాలి పంచుకుంటాను...సరేనా?'


అనుమానం రాదా?

రాజేష్ రాత్రి పన్నెండైనా తన ప్రియురాలి ఇంట్లోనే ఉండిపోయాడు.
'ఔనోయ్! నేనిలా అర్థరాత్రి వరకు మీ ఇంట్లో ఉంటే మీ అమ్మానాన్నలకు అనుమానం రాదా?'


భాష తెలియక...

'మీ వాడు చాలా ధైర్యవంతుడమ్మగారూ... త్రాచు పాముందని అరుస్తున్నా బెదరకుండా నిల్చున్నాడు!'
'ధైర్యమా పాడా...? వాడికి తెలుగురాదు.
ఇంగ్లీష్‌మీడియం..నువ్వేం చెప్పినా అర్థంగాక అలా ఉన్నాడంతే....!''వాళ్లింకా నువ్వు నా స్నేహితురాలివనే అనుకుంటున్నారు!' అందామె అతని పొడుగాటి జట్టును సవరిస్తూ....ఎలా ఉంది?
'ఏం బాస్! కారు కొన్నావ్‌కదా! ఎలా ఉంది?
'అందులో ఏమాత్రం మోతపెట్టని భాగం ఒకే ఒక్కటుంది!'
'ఏంటది?'
'హారన్'

సూర్య బుడత



దారి కనుక్కోండి



శ్రమలో సుఖం

ఒకనాడు అక్బర్ పాదుషా తన మంత్రి బీర్బల్ తో కలిసి వేటకు బయలుదేరాడు.అది చలికాలం. చలి విపరీతంగా ఉంది. కొంతదూరం వెళ్ళిన తర్వాత వాళ్ళ కు మార్గం ప్రక్కన ఒక పేదవాడు పడుకుని కనిపిం చాడు. ఆ మనిషి శరీరం మీద ఒక చిరిగిన అంగీ తప్ప మరే వస్త్రం లేదు.

అక్బర్ ఆ మనిషిని పరీక్షగా చూసి, బీర్బల్!ఈ వ్యక్తి మరణించినట్లున్నాడు కదూ? అని ప్రశ్నించాడు. బీర్బల్ ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళి పరీక్షగా చూసి, లేదు ప్రభూ! ఈ వ్యక్తి మరణించలేదు. ఆదమరచి నిద్రపోతున్నాడు, అన్నాడు.

బీర్బల్ మాటలపై అక్బర్‌కి నమ్మకం కలుగలేదు. ఎవరికైనా నిద్రపడుతుందా? క్రింద పరుపులేదు. కప్పుకోవడానికి కంబళిలేదు క్రింద రాళ్ళు, రప్పలు, పైన చలి యింత చలిలో విశ్రాంతిగా నిద్రించడం కేవలం ధనికులకే సాధ్యపడుతుంది. ఇతడు నిశ్చయంగా మరణించాడు అన్నాడు.

లేదు ప్రభూ! ఇతను మంచి నిద్రలో ఉన్నాడు. ఇటువంటి నిద్ర మీకూ, నాకూ కూడా పట్టదు చెప్పాడు బీర్బల్.

అక్బర్ ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళి పరిశీలనగా చూశాడు. ఆ మనిషి గాఢనిద్రలో ఉన్నట్లుగా గ్రహిం చి ఆశ్చర్యపోయాడు. ఆయన బీర్బల్‌తో బీర్బల్! నువ్వన్నట్లుగానే ఈ వ్యక్తి గాఢనిద్రలో ఉన్నాడు. కానీ యితనికి ఈ రాళ్ళ మీద యింత చలిలో ఎలా నిద్ర పట్టిందో నాకు అర్థం కావడం లేదు అన్నాడు.

జహాపనా! ధనికుడై ఉండడానికి నిద్ర పట్టడానికి ఏమీసంబంధంలేదు. నిద్ర కష్టపడితేనే వస్తుంది. ఈ పేదవాడు కష్టపడి పని చేసి అలసిపోయాడు అందువల్లనే యితనికి గాఢనిద్ర పట్టింది. ఇటువంటి సుఖనిద్ర కష్టపడితేనే లభిస్తుంది అన్నాడు బీర్బల్ .



బీర్బల్ మాటలపై అక్బర్‌కు నమ్మకం కలుగలేదు. అది కాదు బీర్బల్ ఈ వ్యక్తికి ధనవంతుల ఆహార పానీయాలూ, నిద్రపోవడానికి హంసతూలికా తల్పాలు వుంటే ఇతడు ఇంతకంటే గా ఢంగా నిద్రపోగలడన్నాడు. హుజూర్! మీరు అన్న మాటలు నిజంకావు. కావాలం టే ఇతనిని కొంతకాలం ధనవంతునిగా చేసి చూడండి అన్నాడు బీర్బల్ .తన మాటలే నిజమని నిరూపించాలని నిశ్చయిం చుకున్నాడు అక్బర్ చక్రవర్తి. ఆ వ్యక్తిని నిద్ర నుండి లేపి తన వెంట రాజభవనానికి తీసుకువెళ్ళాడు. ఆ వ్యక్తి నివసించడానికి సకల సౌకర్యాలతో ఒక ప్రత్యేక భవనం ఏర్పాటుచేశాడు. రుచికరమైన ఆహార పానీయాలు, విశ్రాంతి తీసుకోవడానికి కావలసిన హంసతూలికాతల్పం వగైరా అన్ని ఏర్పాట్లు చేయిం చాడు.కష్టపడి కాయకష్టం చేసుకునే ఆ వ్యక్తికి ఆ రాజ భవనంలో తినడం విశ్రాంతి తీసుకోవడం తప్ప వేరే విధంగా పక్షంరోజులు గడిచాయి. ఒకనాడు అక్బర్ ఆ వ్యక్తిని గురించి బీర్బల్‌ని అడిగాడు.ప్రభూ! ఆ నకిలీ ధనికుడికి మూడు దినాలుగా జ్వరం అని చెప్పాడు.అక్బర్ ఉలిక్కిపడ్డాడు, అంటే అతనికి విశ్రాంతి లేదన్నమాట. ఎవరి నిర్లక్ష్యంవల్ల ఇలా జరిగింది? అని ప్రశ్నించాడు.

జహాపనా! నాలుగు రోజుల క్రితం సాయంత్రం ఈయన బండిలో కూర్చుని షికారు వెళ్ళాడు. దారిలో చలిగాలి తగిలింది. దాంతో అతనికి జలుబు చేసి జ్వరం వచ్చింది అని చేప్పాడు బీర్బల్ .

చలి నుండి రక్షించుకోడానికి ఆ సమయంలో అతని దగ్గర కంబళి లేదా? అని ప్రశ్నించాడు అక్బర్. లేకేం ప్రభూ! ఆ మనిషి మీద తమకు అపార దయ ఉంది ఇంక వస్త్రాలకు లోటేమిటి? అతని తల నుండి కాళ్ళ వరకూ ఉన్ని వస్త్రం కప్పి ఉంది. అయి నా అతనికి జలుబు చేసింన్నాడు బీర్బల్.అతనికి నిద్ర బాగా పడుతున్నది కదూ! అడిగాడు అక్బర్.ఏపూట సరైన నిద్రలేదు.హంసతూలికా తల్పం మీద విశ్రమించిన పిదపనౌకర్లు కాళ్ళుపడితే కాసేపు నిద్ర పోగలుగుతున్నాడని చెప్పాడు బీర్బల్.

ఏం? ఎందుకని?అక్కడ రోడ్డు ప్రక్కన చిరిగిన బట్టలతో పడుకున్నప్పుడు చలివేయలేదు.ఇక్కడ ఉన్ని వస్త్రం కప్పుకున్నా చలి వల్ల జలుబు చేసింది. అక్కడ అతను రాళ్ళ మీద హాయిగా నిద్రపోగలిగాడు. ఇక్కడ హంసతూలికా తల్పం మీద పడుకున్నా నిద్రపట్టడం లేదు. ఎంత ఆశ్చర్యం? విస్మయపడ్డాడు అక్బర్. దీనిలో ఆశ్చర్యపోవడానికి ఏమీలేదు ప్రభూ! అతడు పాపం ధనికుడై కష్టాల పాలయ్యాడే అన్నాడు బీర్బల్ . రాళ్ళురప్పలపై హాయిగా నిద్రించిన వ్యక్తి హంసతూ లికా తల్పం మీద నిద్రించలేకపోతున్నాడు. ఇది ధనికుడైనందు వలన కలిగిన శిక్ష.ఇంతకు ముందు ఇతడు పగలంతా కష్టపడి పనిచేసేవాడు. అందువలన అతని శరీరం ఆరోగ్యంగా ఉండేది. అతనికి మంచి నిద్రపట్టేది. ఇప్పుడు మీరు ఇతనికి విశ్రాంతినిచ్చి సుకుమారంగా తయారు చేశారు. మామూలు చలి, వేడి కూడా ఇతను ఇప్పుడు భరించలేకపోతున్నాడు అన్నాడు బీర్బల్.అక్బర్‌కు ఇప్పుడు కూడా బీర్బల్ మాటలపై నమ్మకం కలుగలేదు. ఆ రాత్రి ఆయన బీర్బల్‌ని వెంట బెట్టుకుని ఆ నకిలీ ధనవంతుడున్న భవంతికి వెళ్ళాడు.

అక్కడ ఆ వ్యక్తి మంచం మీద నిద్రపట్టక అవస్థపడుతున్నాడు. అక్బర్ ఆ వ్యక్తికి ఎందుకని నిద్రపట్టడం లేదని ప్రశ్నించాడు బీర్బల్‌ని.

జహాపనా! అతని పక్కమీద ఏదో ఉండి గుచ్చుకుంటోంది. అందుకే అతనికి నిద్ర పట్టలేదు అన్నాడు బీర్బల్.

బీర్బల్ లోపలికి వెళ్లి అతని తల్పాన్ని పరీక్షించాడు. దుప్పటి కింద ఒక ప్రత్తి గింజ కనిపించింది. దాన్ని అక్బర్‌కి చూపించి చూడండి ప్రభూ! దీని కారణంగా ఈ కొత్త ధనికుడికి నిద్రపట్టడం లేదు. ఇంతకు ముందు ఇతనికి రాళ్ళు కూడా గుచ్చు కోలేదు. ఇప్పుడు ఈ చిన్న విత్తనం ఇతనికి కష్టం కలిగింది. మీరు ఇతని చేత్తో పక్కకూడా దులపనివ్వడం లేదు. ఇది ధనికుడైనందుకు ప్రాప్తించిన శిక్ష. కష్టపడి పనిచెయ్యకపోవడమే దీనికి కారణం అని చెప్పాడు.


అప్పటికి బీర్బల్ మాటలతో ఏకీభవించాడు అక్బర్. మరునాడు ఆయన ఆ వ్యక్తిని రాజ భవనం నుండి పంపించి వేస్తూ మనుపటి వలే కష్టపడి శ్రమించి సుఖంగా జీవించమని చెప్పాడు.

రివ్వున ఎగిరే
పిట్టల మండీ!
స్వేచ్ఛగా తిరిగే
పిల్లల మండీ!
మతాలు భాషలు
వేరుగా ఉన్నా
అందరూ మాకూ
ఒకటే నండీ!

ఆచారాలు
ఎన్ని ఉన్ననూ
మంచి వాటికే
ఆదరణండీ!
పల్లె పల్లెకు
పోవుదుమండీ
నగరాలన్నీ
చుట్టెదమండీ!

శాంతి వచనాలు
చెప్పెదమండీ!
సమైక్యతను
చాటెదమండీ!
కలిసుంటేనే
కలదు సుఖమనీ
వాడవాడనా
చెప్పెదమండీ!

రంగులు వేయండి



తేడాలు గుర్తించండి



ఇతరులు మనల్ని ఎలా గౌరవించాలని కోరుకుంటామో, ఇతరుల్ని మనం అలాగే గౌరవించాలి - షేక్స్పియర్


వాత్స్యాయన

సెక్స్ సమస్యలకు దివ్య ఔషధం మునగ



పెరటి తులసి వైద్యానికి పనికి రాదంటారు. నిజమే.. శృంగార సమస్యల పరిష్కారానికి మనం నిత్యం టీవీల్లో వచ్చే యాడ్స్‌ను ఫాలో అవుతుంటాం.లేదంటే డాక్టర్ సమరంను కలుస్తాం. ఏవో ఇంగ్లీసు మందులు వాడుతుంటాం. వయాగ్రా లాంటి వాటివైపు మొగ్గుచూపుతాం. కాని వీటి వల్ల సైడ్ ఎఫెక్ట్ ఉంటాయి. మన ఆరోగ్యాన్ని దెబ్బ తీసే ప్రమాదం ఉంది. ఇన్ని బాధలు పడుతున్న మనం.. మన పెరట్లో ఉండే మునగ చెట్టును మాత్రం పట్టించుకోం. ఏంటి మీరువిన్నది నిజమే. మునగ చెట్టు.. ఎన్నో సెక్స్ సమస్యలకు దివ్య ఔషధం. అదెలాగా ఇప్పుడు తెలుసుకుందాం! .. దక్షిణ భారతీయుల మది దోచిన కూరగాయల్లో మునగ ఒకటి. ఈ చెట్టు ఉపయోగాలు ఎన్నో..ఎన్నెన్నో..!!


చెట్టు వేరు నుండి ఆకు వరకు అన్నీ ఉపయోగాలే. విశేషమైన పోషకాలున్న చెట్టుగా ఇది ప్రసిద్ధి కూడా. 5000 సంవత్సరాల క్రితమే ఇది వాడుకలో వున్నట్లు తెలుస్తోంది. మునగ కాయలే కాకుండా ఆకులు కూడా చాలా బలమైన ఆహారం. బాక్టీరియా, శిలీంధ్ర, కీటక సంహారిగా దీనిని వుపయోగిస్తారు. ఎరువుగా కూడా దీన్ని వుపయోగిస్తారు. వేర్లు, ఆకులు, కాయలు, విత్తనాలు వైద్యంలో వుపయోగిస్తున్నారు. ఇటీవల జరిగిన ప్రయోగాలు, పరిశోధనల ఫలితంగా తక్కువ వ్యయంతో మునగ విత్తనాలతో నీటిలోని బ్యాక్టీరియాను నిర్మూ లించి, నీటిని శుద్ధి చేయొచ్చు. మునగ చెట్టు పూలు తెల్లగా, గుత్తులు, గుత్తులుగా వూస్తాయి. కాయలు మూడు పలకలుగా 50 సెంటీ మీటర్ల పొడువు, 1-2 సెంటీ మీటర్ల వెడల్పు వుండి కాడల్లా వుంటాయి. అందుకే ములగకాడ అని కూడా అంటారు. ఎండిన తరువాత కాయలు మూడు భాగాలుగా చీలి, 3 రెక్కలతో కూడిన విత్తనాలు బయటికి వస్తాయి. విత్తనాలు కొమ్మల కత్తిరింపుల ద్వారా ఇవి విస్తరిస్తాయి. మునగ కాయలు, చెట్టులో అన్నిటికన్నా ఎక్కువగా ఉపయోగించే భాగం. వీటిని భారతదేశంలో చిక్కుడు మాదిరిగా వండుకుంటారు. కొన్నిసార్లు మునగ గింజల్ని వేపుకొని తింటారు. మునగ వువ్వులు వుట్టగొడుగులాగా రుచికరంగా ఉంటాయి. శాస్త్రీయ పరిశోధనల్లో విత్తనాలతో నీటిని శుద్ధి చేసే ప్రక్రియ కార్పొరేట్ సంస్థ అయిన జాన్ విల్ల హోసన్స్ మునగపై శాస్త్ర పరంగా ప్రయోగాలు చేసి మునగ విత్తనాలతో నీటిని పరి శుద్ధం చేయొచ్చని నిరూపించారు. విత్తనాలను తీసి బాగా మెత్తగా రుబ్బి ఆ పదా ర్థాన్ని శుద్ధి చేయాల్సిన నీటిలో బాగా కలిపి ఒక గంట సేవు వుంచాలి. పిండితో పా టు బాక్టీరియా, మలినాలు అన్నీ నీటి అడుగుకు చేరుతాయి. మునగలో ఎన్నో ఔషధ విలువలున్నాయి. అయితే మునగ ఆకుల కంటే మునగ కాయలను ఎక్కువగా వాడుతుంటారు. మునగ కాయలతోపాటు వుష్పాలు, బెరడు, వేరు వంటి అన్ని భాగాలలో ఔషధ గుణాలు వుష్కలంగా ఉన్నాయి. మునగలో విటమిన్ ఎ, సిలతోపాటు క్యాల్షియం వుష్కలంగా ఉంది. వంద గ్రాముల మునగ ఆకుల్లో కాల్షియం 440 మిల్లీ గ్రాములు, ఇనుము- 0.85 మిల్లీగ్రాముల బీటా కెరోటీన్లు అధికంగా వుంటాయి. వేరు క్రిమిసంహారిగాను, గనేరియా, సిఫిలిస్ వ్యాధులకు మంచి చికిత్స. ఆకులు, బెరడు, వాత, కంటి సమస్యలకు మంచి మందు. ఆకులు మంచి ఎరువు. పాడి పశువులకు ఆకులు బలవర్ధకం. పాల ఉత్పత్తి 43-60 వరకు పెరుగుతుంది. మునగ మాను నుండి జిగురు పదార్థం లభిస్తుంది. వస్త్ర, తోలు పరిశ్రమలలోను, సౌం దర్య సాధనలోను దీన్ని విరివిగా వాడుతారు. నిత్య జీవితంలో ఎదుర్కొనే అనేక వ్యాధులను తగ్గించే శక్తి మునగ కలిగి ఉంది. కొన్ని వందల శారీరక రుగ్మతలు మునగ వల్ల నయమవుతాయి. ఆరోగ్యంగా జీవించడానికి కావలసిన అన్ని రకాల పోషక పదార్థాలు మునగలో ఉన్నాయి. అన్నిటికీ మించి సెక్స్ సమస్యలకు మునగ దివ్యౌషధంగా పనిచేస్తుంది. అంగస్తంభన సమర్థవంతంగా లేనివారు మునగ చెట్టు ఎండిన బెరడును మెత్తగా పొడి చేసుకుని పెట్టుకోవాలి. ఆ పొడిని ఆవుపాలలో మరగించి మూడు పూటలా నెల రోజులు తీసుకుంటే వీర్యవృద్ధి కలిగి చక్కని అంగస్తంభన అవుతుంది. మునగ పూలు వేడి వేడి పాలలో వేసుకుని తాగితే సెక్స్ సామర్థ్యం విపరీతంగా పెరుగుతుంది. ఇది ఆడవారికి, మగవారికి ఇద్దరికీ పనిచేస్తుంది. సో ఆధునిక శృంగారంలో పటుత్వం కోసం ఇంగ్లీస్ మందులు వాడి, ఆరోగ్యం పాడు చేసుకోవడం కన్నా.. ఈ మునగను ఆశ్రయిస్తే ఎంతో బెటర్!



క్రైం స్టోరీ

వికటించిన వివాహేతర సంభందం!

పరుల సొమ్మే పాము వంటిది..పరస్త్రీని సోదరి భావంతో చూడాలి. ఇక స్నేహితుని భార్య సొంత చెల్లితో సమానం.. ఇవి మన పెద్దలు మనకు తరచూ చెప్పే మంచి మాటలు. మంచి మాటలు మనకు చాలావలకు చెవికి ఎక్కవు. ఎందుకంటే చెడుకు ఆకర్షణ ఎక్కువ కనుక. కామం కమ్మిని వాడికి అసలు ఉచ్చనీచాలు కానరావు. ఇక్కడా అదే జరిగింది. కామంతో కళ్లు మూసుకు పోయి స్నేహితునికి ద్రోహం చేసిన పాపానికి శారీరకంగా మానసికంగా శిక్ష అనుభవిస్తున్నాడో ప్రబుద్ధుడు. వివరాల్లోకి వెళితే.. అది దుబాయ్ నగరం.. భర్త ఆఫీసుకు వెళ్తే.. ప్రియుడితో సొంత ఇంట్లో భార్య రొమాన్స్ చేస్తోంది. భార్యపై అనుమానంతో చెప్పాపెట్టకుండా ఆఫీసు నుంచి వచ్చేశాడా భర్త. అనుకోకుండా ఇంటి డోర్ బెల్ మోగడంతో ఖంగుతిని కంగారులో జరగరానిది జరిగిపోయింది. భార్యతో రొమాన్స్ చేస్తున్నది ఎవరో కాదు.. స్వయానా భర్త స్నేహితుడే కావడం ఇక్కడ మరో ట్విస్ట్.. సిరియాకు చెందిన 27 ఏళ్ల వ్యక్తి దుబాయిలో 21ఏళ్ల భార్యతో ఉంటూ ఓ ఫేమస్ రెస్టారెంట్‌లో చెఫ్‌గా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడు కూడా దుబాయికి వచ్చాడు.అతడు కూడా అదే రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడు.దీంతో తనకు తోడు అనుకున్నాడో, స్నేహితులం ఒక్క దగ్గర ఉంటే మంచి అనుకున్నాడో కాని తాను ఉండే అపార్ట్‌మెంట్‌లోనే ఓ ఫ్లాట్ ఇప్పించాడు. అది అతని సంసారంలో నిప్పులు పోసింది. తన భార్యకు మిత్రుడిని పరిచయం చేశాడు. చాలా మంచివాడనీ, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నాడని కూడా చెప్పాడు. అయితే షిఫ్టుల వారీగా నడిచే ఆ రెస్టారెంట్‌లో.. వాళ్లిద్దరూ ఏకకాలంలో పనిలో ఉండరు. భర్తకు రోజూ రాత్రి ఒంటిగంట వరకూ డ్యూటీ ఉంటుంది. అతడి స్నేహితుడు ఉదయం వెళ్లి సాయంత్రం కాగానే తన ఫ్లాట్‌కు వచ్చేస్తాడు. అదే వారి కొంపముంచింది. భర్త కంటే అందంగా కనిపించడంతో అతడి స్నేహితుడిపై భార్య మోజుపడింది. దేశం కాని దేశం వస్తే తనకు అన్నివిధాలుగా అండగా నిలిచిన స్నేహితుని భార్య అన్న ఇంగితం మరిచిన అతడు కూడా ఆమెపై మనసు పడ్డాడు. ఇద్దరి అభిప్రాయాలు కలవడంతో తొందరగానే వాళ్లిద్దరి అక్రమ సంబంధానికి బీజం పడింది. పక్కపక్క ఇళ్లు కావడంతో ఇంటికి రాకపోకలు పెరిగాయి.పైగా వారిమధ్య మాటలు చూస్తే ...భార్య, తన స్నేహితుడి ప్రవర్తనపై భర్తకు అనుమానం వచ్చింది. ఏదో జరుగుతుందని భావించాడు. స్నేహితుడిని అడగలేక, భార్యను మందలించలేక సతమతమయ్యాడు. తనలో తానే కుమిలి పోయాడు. ఈ క్రమంలో ఓ రోజు తాను బయటకు వెళ్తున్నానని భర్తకు మెసేజ్ చేసింది. బయట ఉన్నప్పుడు దిగిన ఫోటోను వాట్సప్ చేయమని భర్త అడిగితే నాపై నమ్మకం లేదా అంటు బుకాయించి తప్పించుకుంది. దీంతో అతని అనుమానం మరింత ఎక్కువైంది. దీంతో రాత్రి 10 గంటల సమయంలో యజమాని దగ్గర పర్మిషన్ తీసుకుని భార్యకు చెప్పకుండా ఇంటికి వెళ్లాడు. కొద్ది సేపు బయటే ఉండి ఎవరైనా ఏమైనా మాట్లాడుకుంటున్నారా అని విన్నాడు. ఫ్రెండ్ ఉండాల్సిన ఫ్లాట్‌కు తాళం వేసి ఉండటంతో అనుమానం మరింత బలపడింది. అంతే డోర్ బెల్ కొట్టాడు. అప్పటికే భర్త స్నేహితుడితో శృంగార కార్యకలాపాల్లో మునిగి పోయిన భార్యకు దిమ్మతిరిగిపోయింది. భర్త పిలుపులు బయట నుంచి వినిపించడంతో ఏం చేయాలో వాళ్లకు తోచలేదు. తప్పించుకునేందుకు వేరే మార్గం కూడా లేదు. అటువైపు నుంచి భర్త కేకలు.. లోపల ప్రియుడు.. చివరకు ప్రియుడు సాహసం చేసి వాళ్లు ఉంటున్న రెండో అంతస్థు కిటికీ నుంచి దూకేశాడు. అతడు దూకడంతో ప్రమాదం తప్పిపోయిందని నెమ్మదిగా వెళ్లి తలుపు తీసింది.. ఇంతసేపు ఏం చేస్తున్నావ్ అంటూ భర్త ప్రశ్నిస్తే నిద్రపోయానని అబద్ధం చెప్పింది. భర్త ఆమెతో కాసేపు గొడవపడి మళ్లీ రెస్టారెంట్ విధులకు వెళ్లిపోయాడు.. కాని నిజం నిప్పు..పాపం దాగదు..తప్పు చేసిన వారు కొంతకాలం తప్పించుకోగలరు కాని ఎల్లకాలం కాదు అందే జరిగింది.



కొద్దిసేపటి తర్వాత అపార్ట్‌మెంట్ యజమాని దగ్గర నుంచి రెస్టారెంట్‌లో ఉన్న భర్తకు ఫోన్ వెళ్లింది. ఫోన్‌లో అవతలి వ్యక్తి చెప్పింది విని వెంటనే ఆసుపత్రికి పరుగులు తీశాడు. రెండు కాళ్లు విరిగిపోయి, తీవ్ర రక్తస్రావం అవుతూ చికిత్స తీసుకుంటున్న ఫ్రెండ్ తలదించుకుని కనిపించాడు. మీ ఫ్లాట్ కిటికీ నుంచి దూకేశాడు. కాళ్లు విరిగాయి. మీ భార్యతో అక్రమసంబంధం పెట్టుకున్నాడు అని పోలీసులు తను అనుమానపడుతున్న విషయాన్నే చెప్పారు. కానీ భార్య మాత్రం తామిద్దరం కలవడం ఇదే మొదటిసారి అని పోలీసుల వద్ద వాపోయింది. తనను మోసం చేసినందుకు భార్యపై కేసు పెట్టాడా సిరియన్ భర్త. ఈ యేడాది జనవరి 19న జరిగిన ఈ సంఘటనకు సంబంధించి దుబాయిలోని అల్ రషీదియా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. దీనికి సంబంధించిన విచారణ దుబాయి సెషన్స్ కోర్టులో జరిగింది. తామేమీ తప్పు చేయలేదని భార్య విచారణలో చెప్పగా.. స్నేహితుడు మాత్రం తాను తప్పు చేశానని ఒప్పుకున్నాడు. తనను మోసం చేసిన భార్యకు, తన స్నేహితుడికి శిక్ష విధించాలని భర్త న్యాయమూర్తిని వేడుకున్నాడు. అందరి వాదనలు విన్న కోర్టు తుది తీర్పును వచ్చే నెలకు వాయిదా వేసింది. కోర్టు తీర్పు ఎలా ఉన్నా పరస్త్రీ సాంగత్యం..వినాశనానికే దారితీస్తుంది. కోర్టు శిక్ష ఎలా ఉన్నా....హాయిగా ఉద్యోగం చేసుకుంటూ,.త్వరలో పెళ్లి చేసుకోవాల్సిన ప్రియుడు..కాళ్లు విరిగి ఆస్పత్రిలో చేరాడు. సాయం చేసిన స్నేహితుని ముందు దోషిగా తలదించుకున్నాడు. మనిషికి ఇంతకన్నా మరణ శిక్ష మేలుకదా ఆలోచించండి.

జాతకం

ఉప్పుతో దరిద్రాన్ని తరిమెయ్యవచ్చు...ఎలా!

ఉప్పు ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఉంటుంది. ఉప్పు వంటల్లోనే కాకుండా ఇంట్లోని ప్రతికూల పరిస్థితులను అధికమించవచ్చు. ఎంత కష్టపడినా కొంతమందికి ధనం నిలువదు. ఇలా రాగానే అలా ఖర్చుయిపోయినా, అనుకున్న పనులకు ఆటంకాలు ఎదురైనా ఇంట్లో పరిస్థితి బాగాలేకపోయినా ఉప్పుతో ఇలా చేయాలి.

ఇంటిని శుభ్రం చేసే సమయంలో కొద్దిగా సముద్రపు ఉప్పును నీళ్ళలో వేసి ఆ నీటిలో ఇంటిని శుభ్రం చేయండి. ఇలా చేయడం వల్ల మూలమూలనా ఉన్న మురికి పోవడంతో పాటు నెగిటివ్ ఎనర్జీని తొలగిస్తుంది. అలాగే ఒక గాజు గ్లాసులో నీటిని తీసుకొని అందులో కొద్దిగా ఉప్పు వేసి నైరుతి మూలన పెడితే పట్టిన దరిద్రం వదిలిపోతుందట.

ఇలా రోజూ నీటిని మారుస్తూ ఉంచాలి. ఆ నీరు ఎరువు రంగులో మారుతుందేమో గమనించాలి. అలాగే ఒక హాలులో సీసాలో కొద్దిగా ఉప్పు వేసి ఉంచాలి. ఇలా చేస్తే మంచిది. బాత్ రూంలో కూడా ఒక సీసా ఉప్పు వేసి ఉంచాలి. ఇలా చేస్తే ఇంట్లోని ప్రతికూలవాతావరణాన్ని అనుకూలంగా మార్చుకోవచ్చట.



మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....
పుట్టిన తేదీ : ....
పుట్టిన సమయం : ....
పుట్టిన ఊరు (మండలం) : ....
ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

27-8-2017 నుండి 3-9-2017 రాశిఫలం



మేషం:Aries(అశ్విని, భరణి, కృత్తిక - 1) : ఈ వారం విదేశాల్లోని ఆత్మీయుల క్షేమసమాచారం సంతృప్తినిస్తుంది. పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి అభ్యంతరాలెదురోవలసి వస్తుంది. వ్యాపారాల్లో నిలదొక్కుకోవడంతో పాటు అనుభవం గడిస్తారు. హామీలు, మధ్యవర్తిత్వాల జోలికి పోవటం మంచిది కాదు. ఖర్చులు పెరిగినా ధనానికి లోటుండదు.



వృషభం:Taurus (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2):: ఈ వారం పెద్దలకు ఆరోగ్య భంగం, వైద్య పరీక్షలు అవసరమవుతాయి. కుటుంబీకుల ధోరణి చికాకు కలిగిస్తుంది. విద్యార్థుల క్రీడ, క్విజ్ పోటీల్లో విజయం సాధిస్తారు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులు ఫలిస్తాయి. స్త్రీలకు బంధువులు, పొరుగువారితో సఖ్యత నెలకొంటుంది. మీ సంతానానికి కోరుకున్న విద్యావకాశం లభిస్తుంది.



మిథునం: Gemini (మృగశిర -3,4 ,3,4, ఆరుద్ర, పునర్వసు–1,2,3) ఈ వారం చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగస్తులకు యూనియన్ వ్యవహారాలు నిరుత్సాహం కలిగిస్తాయి. ఉన్నతాధికారులకు అదనపు బాధ్యతలు, కిందిస్థాయి సిబ్బందితో చికాకులు తప్పవు. తలపెట్టిన పనుల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా చక్కగా సాగుతాయి. మీ మాటకు అన్ని చోట్ల మంచి స్పందన లభిస్తుంది.



కర్కాటకం: Cancer(పునర్వసు -4, ఈ వారం నూతన ప్రయోగాలు, సాహస కృత్యాలకు దూరంగా ఉండటం మంచిది. ఆస్తి, కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉపాధ్యాయుల శ్రమకు తగిన గుర్తింపు, ప్రశంసలు లభిస్తాయి. సేవ, పుణ్యకార్యాల్లో ప్రముఖంగా వ్యవహరిస్తారు. పత్రికా, వార్తా సంస్థలలోని వారికి ఒత్తిడి, చికాకులు తప్పవు.



సింహం:Leo (మఖ, పుబ్బ, ఉత్తర -1): ఈ వారం మీరెంతగానో ఆందోళన చెందిన ఒక సమస్య సునాయాసంగా పరిష్కారమవుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరం. ప్రయోజనమైన ఖర్చులే ఉంటాయి. ఆహార, ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్త వహించాలి. మీ సంతానానికి ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. మీ శ్రీమతికి అన్ని విషయాలు తెలియజేయడం మంచిది.



కన్య: Virgo (ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2)::ఈ వారం వృత్తి వ్యాపారాల్లో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు అయినవారి ఆకస్మిక రాక ఆశ్చర్యం కలిగిస్తుంది. దుబారా ఖర్చులు అధికం. వాహనం నిదానంగా నడపడం మంచిది. బదిలీలపై వచ్చిన ఉద్యోగస్తులకు అధికారులు, సహోద్యోగులతో సంబంధాలు బలపడతాయి. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో సఫలీకృతులవుతారు.



తుల: Libra (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3) ఈ వారం కుటుంబీకుల కోసం బాగా శ్రమిస్తారు. ధనమూలకంగా సమస్యలెదురయ్యే సూచనలున్నాయి. అసాధ్యమనుకున్న పనులు సునాయాసంగా పూర్తి చేస్తారు. ఇతరుల నుంచి ఇబ్బందులెదుర్కొంటారు. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు ఫలిస్తాయి. కళ, క్రీడ, సాంకేతిక రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృశ్చికం: Scorpio (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ) ఈ వారం ప్రేమ, వ్యవహారాల్లో అతిగా వ్యవహరించడం వల్ల చిక్కుల్లో పడే ఆస్కారం ఉంది. మీ అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. సంతకాలు, చెక్కుల జారీలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులు, అధికారులు, ధన ప్రలోభానికి దూరంగా ఉండటం మంచిది. కంప్యూటర్ రంగాల వారికి చికాకులు తప్పవు.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1): ఈ వారం ప్లీడర్లు ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. చక్కని ఆలోచనలు, మంచి ప్రణాళికలతో యత్నాలు సాగిస్తారు. కొన్ని విషయాల్లో మీ ఊహలు, అంచనాలు నిజమవుతాయి. క్రయ విక్రయాలు లాభసాటిగా ఉంటాయి. మీ అభిప్రాయాలు, పథకాలు గోప్యంగా ఉంచండి. ఆస్తి వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2):ఈ వారం ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం మంచిది. కొత్త సమస్యలు తలెత్తే సూచనలున్నాయి. జాగ్రత్త వహించండి. కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉంది. దైవ, సేవ, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వాణిజ్య ఒప్పందాలు, నూతన పెట్టుబడుల విషయంలో ఏకాగ్రత ముఖ్యం.



కుంభం:Aquarius (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3 ఈ వారం ముఖ్యమైన వ్యవహారాల్లో అనుభవజ్ఞుల సలహా పాటించడం మంచిది. దేనియందు ఏకాగ్రత అంతగా ఉండదు. బ్యాంకుల నుంచి పెద్ద మొత్తంలో ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త. గత సంఘటనలు పదేపదే జ్ఞప్తికి వస్తాయి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందిస్తారు. అదనపు రాబడి కోసం చేసే యత్నాలు ఫలిస్తాయి.



